News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :318 | ఖమ్మం | బుధవారం జనవరి 1, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తెలుగు రాష్ట్రాల్లో అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

తెలుగు రాష్ట్రాల్లో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. టపాసుల మోతలు.. యువత కేరింతల నడుమ తెలుగు రాష్ట్రాల్లో కొత్త సంవత్సరం వేడుకలు అంబరాన్నంటాయి. 2024కి ముగింపు పలుకుతూ సంబరాలు నిర్వహించారు. 2025కి స్వాగతం పలుకుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖ, వరంగల్, తిరుపతి, నిజామాబాద్, ఖమ్మం వంటి నగరాల్లో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. డ్యాన్స్‌లతో యువత అదరగొట్టారు.



## కొత్త సంవత్సరం రోజున కేటీఆర్ ను బాధ పెట్టవద్దు..
### రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి



- కేటీఆర్ క్వాష్ పిటిషన్ పై తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు
- తీర్పు ఇచ్చేంత వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశం
- 3, 4 తేదీల్లో కేటీఆర్ గురించి చూద్దామని వ్యాఖ్య

ఫార్ములా ఈ-కార్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పెట్టుకున్న క్వాష్ పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారించింది. సుదీర్ఘ వాదనల అనంతరం


వివరాలు 2లో..

## అనవసర వివాదాల్లోకి సినీ ఇండస్ట్రీని లాగొద్దు
### కేటీఆర్ పై దిల్ రాజు కామెంట్స్..



ఇటీవల జరిగిన సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై సినీ ఇండస్ట్రీకి తెలంగాణ ప్రభుత్వానికి మధ్య నెలకొన్న వివాదం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇండస్ట్రీ పెద్దలు సీఎం రేవంత్ తో భేటీ అవ్వడంతో ఈ వివాదం కాస్త సద్దుమణిగింది. ఇదిలా ఉండగా..

వివరాలు 2లో..



- ఫార్ములా ఈ-రేస్ కేసులో క్వాష్ పిటిషన్ వేసిన కేటీఆర్
- సుదీర్ఘ వాదనల అనంతరం తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు
- కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు పొడిగింపు

# ఇంకా ఉంది

### కేటీఆర్ క్వాష్ పిటిషన్ విచారణ తీర్పు జనవరి 6 వ తేదీకి రిజర్వ్




### అప్పటి వరకు అరెస్టు చేయొద్దని ఆదేశం

వివరాలు 2లో..

- హైకోర్టులో వాడి వేడిగా వాదనలు
- అగ్రిమెంట్ కు అరవిందే బాధ్యుడు
- ఆయన ఫైల్ ఇస్తే కేటీఆర్ సంతకం చేశారు
- కేటీఆర్ తరఫున అడ్వొకేట్ దవే వాదనలు
- డబ్బు చేరిన వ్యక్తిపై కేసు పెట్టారా: హైకోర్టు

ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ పై హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. క్వాష్ పిటిషన్ పై న్యాయస్థానం తీర్పు రిజర్వు చేసింది. తీర్పు వెల్లడించేవరకు కేటీఆర్ ను అరెస్టు చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది.ఫార్ముాలా

## జనవరి 4న తెలంగాణ కేబినెట్ సమావేశం

- సచివాలయంలో సాయంత్రం నాలుగు గంటలకు సమావేశం
- రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశం
- ఇళ్ల నిర్మాణానికి సబ్సిడీ రేటుతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేసే అంశంపై చర్చ

వివరాలు 2లో..



## రేషన్ బియ్యం అక్రమరవాణాపై ఏర్పాటు చేసిన సిట్ లో మార్పులు చేసిన ఏపీ ప్రభుత్వం


- కాకినాడ పోర్టు నుంచి బియ్యం అక్రమ రవాణా
- ఇటీవల వినీత్ బ్రిజ్ లాల్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు
- సిట్ లోని నలుగురు డీఎస్పీలపై అభ్యంతరాలు
- నలుగురినీ తొలగించిన ఏపీ ప్రభుత్వం
- కొత్త సిట్ లో పౌరసరఫరాల శాఖ అధికారులకు చోటు

వివరాలు 2లో..

కాకినాడ పోర్టు నుంచి రేషన్ బియ్యం విదేశాలకు తరలిపో తుండడంపై ఏపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. సీఐడీ ఐజీ వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలో... సీఐడీ ఎస్పీ ఉమామహేశ్వర రావు, డీఎస్పీలు బాలసుందరరావు,



## 'అలా ఎలా కూల్చేస్తారు..?'
### హైదరాబాద్‌లో కూల్చివేతలు... హైడ్రాపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం




- ఖాజాగూడ బ్రాహ్మణకుంటలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా తీరుపై ఆగ్రహం
- నోటీసులు జారీ చేసిన 24 గంటల్లోపే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీత
- ఇలాగే వ్యవహరిస్తే కమిషనర్‌ను కోర్టుకు పిలిపిస్తామని హెచ్చరిక

వివరాలు 2లో..

## మద్యం దుకాణదారులకు శుభవార్త చెప్పిన ఏపీ సర్కారు... మార్జిన్ పెంపు

- ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- రిటైల్ షాపుల మార్జిన్ 10.5 శాతం నుంచి 14 శాతానికి పెంచుతూ నిర్ణయం
- గీత కులాలకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపుపై నిర్ణయం

మద్యం దుకాణదారులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మద్యం రిటైల్ షాపులకు ఇచ్చే మార్జిన్ ను పెంచుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు మద్యం షాపులకు

వివరాలు 2లో..




## ఏపీలో సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రమోషన్లు



వివరాలు 2లో..

- పలువురు ఐఏఎస్ లకు ముఖ్య కార్యదర్శి హోదా
- మరికొందరికి కార్యదర్శి హోదా
- ఐపీఎస్ అధికారులు సిద్ధార్థ్ కౌశల్, విక్రాంత్ పాటిల్ లకు కూడా పదోన్నతి

## కొత్త ఏడాదిలో ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు వస్తేనే పురోగతి

- ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్న కేసీఆర్
- 2025లో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించిన కేసీఆర్
- మంచి, చెడులను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని వ్యాఖ్య

కొత్త ఏడాదిలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని, ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. 2025 కొత్త ఏడాది సందర్భంగా ఆయన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ ప్రకటనను విడుదల చేశారు.అదే సమయంలో పురోగతి దిశగా

వివరాలు 2లో..



## క్యాడర్ తో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్... 2029 ఎన్నికలే లక్ష్యం అంటూ దిశానిర్దేశం




- ఏదీ రాత్రికి రాత్రే జరిగిపోదన్న చంద్రబాబు
- కష్టపడి పనిచేస్తేనే ఫలితాలు వస్తాయని వెల్లడి
- వచ్చే ఎన్నికలకు ఇప్పటినుంచే సిద్ధం కావాలని పిలుపు

2024 ఏడాది ముగుస్తున్న నేపథ్యంలో ఏపీ సీఎం, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు తమ పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏదైనా సరే రాత్రికి రాత్రే జరిగిపోవాలని ఆశించవద్దని, కష్టపడి పనిచేస్తేనే ఫలితాలు వస్తాయని స్పష్టం చేశారు. 2029 ఎన్నికలకు మనం ఇప్పటి నుంచే పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. 2024 మనకు

వివరాలు 2లో..

# అప్పటి వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దు

- మొదటి పేజి తరువాయి

ఈ కార్ రేసింగ్ కేసులో కేటీఆర్ వేసిన క్వాష్ పటిషన్ వాదనలు వాడీవేడిగా ముగిశాయి. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తరుపున ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. అసలు ఈ కేసులో కేటీఆర్ పై అభియోగాలు ఏంటని ప్రభుత్వ న్యాయవాదిని న్యాయస్థానం ప్రశ్నించింది. ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా డబ్బు చెల్లించడంతో కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసిందని పీపీ కోర్టుకు వివరించారు. అవినీతి నిరోధక చట్టం, నేరపూరిత సెక్షన్ల కింద కేసు ఫైల్ చేసినట్లు తెలిపారు. ఐఏఎస్ అధికారి దాన కిశోర్ ఫిర్యాదు మేరకు కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసిందని పీపీ న్యాయస్థానానికి వెల్లడించారు. మరీ ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థను నిందితుల జాబితాలో చేర్చారా అని పీపీని న్యాయస్థానం ప్రశ్నించింది. ఎఫ్ఈవో వివరాలను కేటీఆర్ తరుపు న్యాయవాది సిద్ధార్థ్ దవే కోర్టుకు వివరించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ లో ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే, ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు ఏసీబీ విచారణకు ఆదేశించింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ఇష్యూపై కేసు నమోదు చేసిన ఏసీబీ.. అప్పటి మంత్రి కేటీఆర్ ను ఏ1 నిందితుడిగా పేర్కొంది. నిబంధనలకు విరుద్ధంగా రూ.55 కోట్లు విదేశీ సంస్థలకు చెల్లించారని కేటీఆర్‌పై అభియోగాలు మోపింది. ఈ కేసును సవాల్ చేస్తూ కేటీఆర్ హైకోర్టు ఆశ్రయించారు.

# రేషన్ బియ్యం అక్రమరవాణాపై ఏర్పాటు చేసిన సిట్ లో మార్పులు చేసిన ఏపీ ప్రభుత్వం

- మొదటి పేజి తరువాయి

అశోక్ వర్ధన్, రత్తయ్య, గోవిందరావులతో ఈ సిట్ ను ఏర్పాటు చేశారు. అయితే, ఈ సిట్ లోని నలుగురు డీఎస్పీల నియామకం పట్ల తీవ్ర విమర్శలు వచ్చాయి. వారిపై అభ్యంతరాల నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం తాజాగా ఈ సిట్ లో మార్పులు చేస్తూ కొత్త సిట్ ను ప్రకటించింది. వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలోనే ఈ కొత్త సిట్ పనిచేస్తుంది. ఇందులో సీఐడీ ఎస్పీ ఉమామహేశ్వరరావు, బీసీ సంక్షేమశాఖ కాకినాడ ఈడీ శ్రీనివాసరావు, మహిళా శిశుసంక్షేమశాఖ కర్నూలు ఆర్జేడీ రోహిణి, విజయనగరం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మధుసూదన్ రావు, కోనసీమ జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ బాలసరసర్వతి సభ్యులుగా ఉంటారు. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. తాజా సిట్ లో ఇద్దరు ఐపీఎస్ అధికారులు, ఇద్దరు డిప్యూటీ కలెక్టర్ హోదా అధికారులు ఉన్నారు. కొత్త సిట్ లో పౌరసరఫరాల శాఖ అధికారులకు కూడా స్థానం కల్పించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కాకినాడలో నమోదైన 13 ఎఫ్ఐఆర్ లపై సిట్ దర్యాప్తు జరపనుంది.

# మద్యం దుకాణదారులకు శుభవార్త చెప్పిన ఏపీ సర్కారు... మార్జిన్ పెంపు

- మొదటి పేజి తరువాయి

10.5 శాతం మార్జిన్ ఇస్తున్నారు. దీని వల్ల తాము నష్టపోతున్నామని, మార్జిన్ పెంచాలని యజమానులు కోరుతున్నారు. ఈ విషయంలో వాస్తవ పరిస్థితులను పరిశీలించిన ప్రభుత్వం మార్జిన్ ను తెలంగాణలో ఇచ్చినట్లు ఇక్కడ కూడా 14 శాతం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. చంద్రబాబు ఎక్సైజ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చేందుకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మద్యం షాపుల్లో గీత కులాలకు 10 శాతం షాపులు కేటాయించాలని, ఇందుకు సంబంధించి వారం రోజుల్లో నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3,396 మద్యం షాపులు ఉండగా ఇందులో 10 శాతం అంటే 340 షాపులు గీత కులాలకు ఇవ్వనున్నారు. గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, గామల్ల, కలాలీ, శ్రీసాయన, శెగిడి, గౌండ్ల, యాత, సోంది వంటి కులాలకు 10 శాతం రిజర్వేషన్ కింద షాపులు కేటాయిస్తారు. షాపులను అక్కడ ఉన్న ఆయా కులాల సంఖ్య ఆధారంగా వారికి కేటాయిస్తారు. ఒక్కొక్కరు ఎన్ని షాపుల కోసం అయినా ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఒక వ్యక్తికి ఒకటే షాపు కేటాయిస్తారు. ఈ షాపుల కాలపరిమితి 2026 సెప్టెంబర్ 30 వరకు ఉంటుంది. దీనిపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన అధికారులు... ఆ వివరాలను సీఎం ముందు ఉంచారు. అన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి నోటిఫికేష్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మరోవైపు రూ. 99కి మద్యం అందుబాటులోకి తేవడంపైనా చర్చించారు. ప్రతి సంవత్సరం మద్యం అమ్మకాలు పెరుగుతాయని... అయితే తక్కువ రేట్లకే మద్యం అమ్మకం వల్ల ప్రభుత్వానికి ఆశించిన స్థాయి ఆదాయం లభించడం లేదని అధికారులు తెలిపారు. అయినా సరే తక్కువ రేటుకే మద్యం అన్ని చోట్లా అందుబాటులో ఉండేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు.

అదే సమయంలో రాష్ట్రంలో బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా ఉండాలని సీఎం సూచించారు. మద్యం తయారీ, సరఫరా, సేల్స్ ను టెక్నాలజీ సాయంతో పర్యవేక్షించి... నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన సమీక్షకు మంత్రి కొల్లు రవీంద్ర, ఆబ్కారీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# క్యాడర్ తో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్... 2029 ఎన్నికలే లక్ష్యం అంటూ దిశానిర్దేశం

- మొదటి పేజి తరువాయి

స్ఫూర్తిదాయక సంవత్సరం అని చంద్రబాబు అభివర్ణించారు. అక్టోబరు 26న ప్రారంభించిన సభ్యత్వాలు 93 లక్షలు దాటాయని, రాబోయే రోజుల్లో దశ దిశ నిర్దేశించుకుందామని తెలిపారు. రూ.100 సభ్యత్వ రుసుముతో రూ.5 లక్షల బీమా అందించబోతున్నామని వివరించారు.

తెలంగాణలో భారీ ఎత్తున సభ్యత్వాలు నమోదవుతున్నాయని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదును మరో 15 రోజులు పొడిగించామని తెలిపారు. మహానాడు లోపు అన్ని కమిటీల నియామకాలు పూర్తి చేస్తామని చెప్పారు.

**ఎక్సైజ్ శాఖపై చంద్రబాబు సమీక్ష**

సీఎం చంద్రబాబు నేడు ఎక్సైజ్ శాఖపైనా సమీక్ష జరిపారు. గీత కులాలకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపుపై నిర్ణయం తీసుకున్నారు. 340 దుకాణాలు కేటాయించేందుకు వారం రోజుల్లో నోటిఫికేషన్ జారీ చేసేందుకు పచ్చజెండా ఊపారు. ఇక, రిటైల్ షాపుల మార్జిన్ ను 10.5 శాతం నుంచి 14 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. రూ.99కే మద్యంతో పాటు, అన్ని రకాల బ్రాండ్లు దుకాణాల్లో అందుబాటులో ఉంచాలని చంద్రబాబు స్పష్టం చేశారు. బెల్ట్ షాపులపై కఠిన వైఖరి అవలంబించాలని, టెక్నాలజీ ద్వారా మద్యం అమ్మకాలు ట్రాక్ చేయాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు నిర్దేశించారు.

# 'అలా ఎలా కూల్చేస్తారు..?'

హైడ్రాపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖాజాగూడ బ్రాహ్మణకుంటలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై తీవ్రంగా స్పందించింది. నోటీసులు జారీ చేసి కనీసం 24 గంటలు కూడా గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని అసహనం వ్యక్తం చేసింది.కూల్చివేతలపై హైడ్రా కమిషనర్‌కు గతంలో స్పష్టంగా చెప్పినప్పటికీ అదే విధంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే వ్యవహరిస్తే మరొకసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టారంటూ ఖాజాగూడలో హైడ్రా ఈరోజు నిర్మాణాలను కూల్చివేసింది. దీనిని సవాల్ చేస్తూ మేకల అంజయ్య, మరికొంతమంది హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ కె.లక్ష్మణ్ విచారించారు. విచారణ సందర్భంగా నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోపే కూల్చివేసినట్లు హైకోర్టు గుర్తించింది. 24 గంటలే సమయం ఇస్తే ఎలా? నోటీసులు జారీ చేసిన బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని హైకోర్టు ప్రశ్నించింది. ఆక్రమణల తొలగింపుకు సంబంధించి చట్ట ప్రకారమే చర్యలు తీసుకోవాలని హైడ్రాను ఆదేశించింది. మరోసారి నోటీసులు ఇచ్చి... పిటిషనర్ వివరణ తీసుకున్నాక చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

## ఏపీలో సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రమోషన్లు

నూతన సంవత్సర ఆగమనా నికి ముందు ఏపీలో పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రభుత్వ శుభవార్త చెప్పింది. వారికి ప్రమోషన్లు ఇస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ ఐఏఎస్ అధికారులు సాల్మన్ ఆరోక్యరాజ్, సురేశ్ కుమార్ లకు పదోన్నతి కింద ముఖ్య కార్యదర్శి హోదా కల్పించారు. ఇకపై సురేశ్ కుమార్ పెట్టుబడులు, మౌలిక సదుపాయల కల్పన శాఖ ముఖ్య కార్యదర్శిగా వ్యవహరించనున్నారు. డిప్యుటేషన్ పై కేంద్రం ప్రభుత్వంలో పనిచేస్తున్న సాల్మన్ ఆరోక్యరాజ్ కూడా పదోన్నతి అనంతరం ముఖ్య కార్యదర్శి హోదా పొందుతారు. వీరిద్దరూ 2000 సంవత్సరం బ్యాచ్ కి చెందిన అధికారులు. ఇక, వీరపాండ్యన్, సీహెచ్ శ్రీధర్, కార్తికేయ మిశ్రాలకు కార్యదర్శి హోదా కల్పించారు. కార్తికేయ మిశ్రా ప్రస్తుతం ఏపీ ముఖ్యమంత్రి కార్యాలయంలో సహాయ కార్యదర్శిగా ఉన్నారు. ఇకపై ఆయన సీఎంవోలోనే కార్యదర్శిగా కొనసాగుతారు. కడప జిల్లా కలెక్టర్ గా ఉన్న శ్రీధర్ అదే పదవిలో కొనసాగనుండగా... గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవోగా ఉన్న వీరపాండ్యన్ కూడా అదే పదవిలో కొనసాగనున్నారు. అటు, ఐపీఎస్ అధికారులు సిద్ధార్థ్ కౌశల్, విక్రాంత్ పాటిల్ కూడా ప్రమోషన్లు అందుకున్నారు. అయితే వీరిద్దరి పదవులపై స్పష్టత రావాల్సి ఉంది. విక్రాంత్ పాటిల్ ప్రస్తుతం కాకినాడ జిల్లా ఎస్పీగా వ్యవహరిస్తుండగా... సిద్ధార్థ్ కౌశల్ లా అండ్ ఆర్డర్ ఐజీగా కొనసాగుతున్నారు.

## కొత్త సంవత్సరం రోజున కేటీఆర్ ను బాధ పెట్టవద్దు.. రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి

- మొదటి పేజి తరువాయి

తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. తీర్పు ఇచ్చేంత వరకు కేటీఆర్ ను అరెస్ట్ చేయవద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది.

ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ... కొత్త సంవత్సరం రోజున కేటీఆర్ ను బాధ పెట్టవద్దని ఎద్దేవా చేశారు. న్యూ ఇయర్ ను ఎంజాయ్ చేయనివ్వాలని చెప్పారు. ఒక రెండు రోజులు ఎంజాయ్ చేయనిద్దామని... జనవరి 3, 4 తేదీల్లో కేటీఆర్ గురించి చూద్దామని వ్యాఖ్యానించారు.

నల్గొండ జిల్లా ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ అని కోమటిరెడ్డి చెప్పారు. 4 లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్ట్ నీరు ఇస్తుందని అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పని చేయరని... కాంట్రాక్టర్లు పని చేయకపోతే మంత్రికి చెప్పాలని సూచించారు. అధికారులు సీరియస్ గా పని చేస్తే ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తి చేయవచ్చని చెప్పారు. ఎస్ఎల్బీసీ ఒక వరల్డ్ వండర్ అని... ఇది పూర్తయితే ప్రపంచమంతా వచ్చి చూస్తుందని అన్నారు.

## జనవరి 4న తెలంగాణ కేబినెట్ సమావేశం

వచ్చే జనవరి 4న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఆ రోజున సాయంత్రం నాలుగు గంటలకు సచివాలయంలో కేబినెట్ సమావేశం జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది.సంక్రాంతి పండుగ తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

ఈ కేబినెట్ సమావేశంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ రేటుతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలనే ప్రతిపాదనపై కేబినెట్ చర్చించే అవకాశముంది. అలాగే విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికపై చర్చించనున్నారు. యాదగిరిగుట్ట దేవాలయానికి టీటీడీ తరహా బోర్డును ఏర్పాటు చేసే దిశగా కేబినెట్ ఓ నిర్ణయం తీసుకునే అవకాశముంది.

## అనవసర వివాదాల్లోకి సినీ ఇండస్ట్రీని లాగొద్దు

- మొదటి పేజి తరువాయి

ఈ భేటీపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న క్రమంలో నిర్మాత, టీఎఫ్డీసీ ఛైర్మెన్ దిల్ రాజు స్పందించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు దిల్ రాజు. సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమని అన్నారు. సీఎంతో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదని అందరికీ తెల్సిందేనని.. అనవసర వివాదాల్లోకి సినీ ఇండస్ట్రీని లాగొద్దని అన్నారు దిల్ రాజు.తెలుగు చిత్ర పరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన ఈ సమావేశం పట్ల పరిశ్రమ చాలా సంతృప్తిగా ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పయనంలో తెలుగు చిత్ర పరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామజిక సంక్షేమానికి, మా బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం కాంక్షించారని అన్నారు దిల్ రాజు. హైదరాబాదును గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ హబ్ గా తీర్చదిద్దాలన్నదే సీఎం రేవంత్ సంకల్పమని.. సీఎం బలమైన సంకల్పాన్ని తెలుగు చిత్ర పరిశ్రమ ప్రతినిధులుగా తామంతా స్వాగతించామని స్పష్టం చేశారు. అనవసర వివాదాల్లోకి తెలుగు చిత్ర పరిశ్రమను లాగి లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దని మనవి చేస్తున్నానని అన్నారు. రాజకీయ దాడి, ప్రతిదాడులకు దయచేసి పరిశ్రమను వాడుకోవద్దని అందరిని కోరుతున్నామని అన్నారు.లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తున్న తెలుగు చిత్ర పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నామని అన్నారు దిల్ రాజు.

## కొత్త ఏడాదిలో ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు వస్తేనే పురోగతి

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వాలు కృషి చేయాలని సూచించారు. 2025 సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. కాలప్రవాహంలో వచ్చే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞతను అలవర్చుకుంటూ ఆశావహ దృక్పథంతో జీవితాలను చక్కదిద్దుకోవాలన్నారు.

## ఇందిరమ్మ సర్వే ఇంటింటా పంచాయతీ సెక్రెటరీ



(సీకే న్యూస్) చేగుంట:చేగుంట మండల కేంద్రంలోని బోనాల గ్రామంలో, ఇందిరమ్మ సర్వే శరవేగంగా కొనసాగడంతో గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నారు సర్వేలో భాగంగా సర్వేను పరిశీలిస్తున్న బి కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ కమిటీ, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ.అధ్యక్షుడు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు.

- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్య నారాయణ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 31, హైదరాబాద్, ఖమ్మం, భద్రాచలం, మణుగూరు తదితర ప్రాంతాలలో సఖీ జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. ఆచార సంప్రదాయాలకు ప్రతీక నూతన సంవత్సరం. దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలతో సిరి సంపదలతో తుల తూగాలని సఖి జాతీయ మహిళా మండలి తరఫున కోరుకుంటున్నాం

భారత దేశంలోని ప్రజలు పాడిపంటలతో రైతాంగం వ్యవసాయ కూలీలు సంతోషంగా ఉండాలని, వివిధ డిపార్ట్మెంట్ల లో ప్రభుత్వ ఉద్యోగాలు చేసేవారు ప్రైవేటు ఉద్యోగాలు చేసేవారు తమ బాధ్యతలలో సంతోషాలతో నిండి ఉండాలని, వికలాంగులు , వితంతువులు, అవ్వ తాతలు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు, అందరూ దేశ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించాలని సఖీ జాతీయ మహిళా మండలి తరఫున కోరుకుంటున్నట్లు పౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.

## భక్తులకు టెంపరరీ టాయిలెట్లు నిర్మాణం వేగవంతం చేయాలి.

ఐటిడిప ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 31, ముక్కోటి ఏకాదశి పర్వదినానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ముఖ్య కూడళ్ళలో భక్తులు అధికంగా బస చేసే ప్రదేశాలలో టెంపరరీ టాయిలెట్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

మంగళవారం భద్రాచలంలోని కాపా రామలక్ష్మి మరియు కరకట్ట పక్కన ఉన్న తాత్కాలికంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు బస చేసే ప్రదేశాలలో మంచినీటి సమస్య రాకుండా టాయిలెట్లు నిర్మించాలని అలాగే స్నానాలు గదులు కూడా అందుబాటులో ఉండాలని అన్నారు. గ్రామ పంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కొరత లేకుండా చూడాలని అన్నారు. అనంతరం గోదావరి కరకట్ట ప్రదేశాలలో వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించి జనాలు ఎక్కువ వచ్చే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేసి గిరిజన కల్చర్కు సంబంధించిన వస్తువులు ఆహార పదార్థాలు అమ్ముకునే విధంగా చూడాలని అన్నారు. అనంతరం ఉత్తర ద్వారా దర్శనం ప్రదేశాలను పరిశీలించి భక్తులు రాత్రిపూట బసజేసే ప్రదేశాలు మరియు అధ్యయనోత్సవాలు ప్రారంభం దగ్గర నుంచి నిర్వహించే కల్చరల్ ప్రోగ్రామ్స్ గురించి దేవస్థానం ఈవో రమా దేవిని అడిగి తెలుసుకున్న అనంతరం షెడ్యూలు కులాలకు సంబంధించిన అనాథ శరణాలయాన్ని పరిశీలించి అనాథ శరణాలయం ముందు ఖాళీగా ఉన్న స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డి ఈ హరీష్ కు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఈ రవీంద్రరావు, డి ఈ వెంకటేశ్వర్లు, జేడీఎం హరికృష్ణ, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, టి ఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు.

బిజెపి పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు సిఎన్ రెడ్డి .

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ఆరూరు గ్రామానిక చెందిన సీనియర్ నాయకులు. సీఎన్ రెడ్డి వారు గ్రామ ప్రజలకు వలిగొండ మండలం గ్రామ ప్రజలకు నూతన సంవత్సరం 2025 నూతన సంవత్సరం ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు ఆయురారోగ్యాలతో వలిగొండ మండల ప్రజలు కు ప్రత్యేకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 31, జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాల తో, సుఖ సంతోశాల తో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. జిల్లాలో మంచి పంటలు పండి, పారిశ్రామిక పరంగా విద్యా పరంగా మరియు పర్యాటకంగా మంచి అభివృద్ధిని సాధించాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తామని, అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులు అందరూ కలిసి కొత్త ఉత్సాహంతో పని చేద్దామని జిల్లా కలెక్టర్ తెలిపారు.




## ఏకసభ్య కమీషనర్ కు వినతి పత్రం అందజేసిన.





- మిత అయ్యళ్వార్ సంఘం జిల్లా నాయకులు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 31,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై ఒక సవివర అధ్యాయాన్ని నిర్వహించడం కోసం విచా రణ కమిషన్ నివేదికను చేపట్టింది.కుల గణన వర్గీకరణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని షెడ్యూల్డ్ మిత అయ్యళ్వార్ ఎస్సీ (48) కులానికి చెందిన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బూరుగుల రామకృష్ణ భవన్ లో ఏకసభ్య కమిషనర్ డాక్టర్ జస్టిస్ షమీస్ అక్తర్ (తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ జడ్జి ఎంక్వైరీ కమిషన్) ని కలసి కుల వర్గీక రణలో మిత అయ్యళ్వార్ ఎస్సీ కులానికి చెందాల్సిన రిజర్వేషన్ లను, కులానికి తగిన గుర్తింపు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు తుమ్మ కొమ్మ వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శులు మేకల మోహన్ రావు యర్నం శ్రీనివాసరావులు కోశాధికారి తాళ్లూరి రామ దాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మా కుల జనాభా సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ అన్ని జిల్లాలో మా కులం అభివృద్ధి చెందక పేదరికం లోనే ఉన్నాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో మిత అయ్యళ్వార్ ఎస్సీ కుల సంఖ్య ఉందని గ్రామాల వారిగా అతి తక్కువ కుటుంబాలు మాత్రమే ఉంటా యన్నాయని మా కులవృత్తి పౌరోహి త్యం,అర్చకత్వం, ఆయుర్వేదిక వైద్యం, హరికథలు, బుర్రకథలు చెబుతూ జీవనో పాది పొందుతామన్నామని తెలిపారు. మా కులస్తులు నిత్యము నుదుటన త్రినా మం ధరించి శ్రీ మహా విష్ణువును పూజిస్తూ గ్రామాలలో సనాతన హిందూ ధర్మ ప్రచా రం చేయడం మాల కులస్తులకు కుల గురువులుగా వ్యవహరిస్తూ వాళ్లకు పంచాంగ శ్రవణం చేయడం, వివాహాలు దశది నకర్మలు జరిపించి వాళ్ళు ఇచ్చిన సంభా వనతో కుటుంబాలు పోషించుకుని వాళ్ళ మన్నామని తెలిపారు.మా పూర్వీకుల కాలం నాటి నుండి నేటి వరకు పౌరో హిత్యం చేస్తూ నేటికీ ఎన్ని కుటుంబాలు అభివృద్ధికి నోచుకోక వెనుకబడే ఉన్నా మన్నారు. మేము నేటికీ విద్యా,ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వెనుక బడే ఉన్నామన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న మాకు మిత అయ్య ళ్వార్ ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని కోరారు. గతంలో జరిగిన రిజర్వేషన్ లో మిత అయ్యళ్వార్ ఎస్సీ (48) కులానికి ఒక శాతం రిజర్వేషన్ కల్పించారని ఇప్పుడు జరుగుతున్న కుల వర్గీకరణలో ఐదు శాతం రిజర్వేషన్ పెంచాలని ఏకసభ్య ఎంక్వైరీ కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో గుర్రం వెంకటదాసు, పొత్తూరి శ్రీనివాసరావు, తోకల శంకర్, తాళ్లూరి శివ,జెట్టి దినేష్, ఖమ్మం జిల్లా తరపు నుండి గోవర్ధనగిరి దశరథ, గుజ్జ శ్రీకాంత్,సూర్యాపేట జిల్లా నుండి కామళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు ముగింపు

సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 31 : శ్రీశ్రీశ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు ఈ రోజుతో ముగియడంతో ఈ నెల రోజులు అంగరంగ వైభవంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శన భాగ్యం కల్పించడంలో ముఖ్య పాత్ర పోషించిన ఆలయ ఈవో శోభా రాణి కి,ఈఈ రమణ కి, ఎఈవో తిరుమలేశ్వర రావు కి,ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి.దేముడు బాబు కి,ఆలయ ప్రధాన అర్చకులు కె. శ్రీనివాస శర్మ ని,ఆలయ అర్చకులను, సిబ్బందిని అభినందిస్తూ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ శాలువాలతో సత్కరించడం జరిగింది.ఈ మార్గశిర మాసోత్సవాలలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా భక్తులకు దర్శనాలు కల్పించిన ఆలయ సిబ్బందిని,శాంతి భద్రతలకి ఎటువంటి విఘాతం కలగకుండా చూసిన పోలీస్ సిబ్బందిని,ఎప్పటికప్పుడు ఆలయ ఆవరణలు పరిశుభ్రంగా



ఉంచిన జి.వి.యం.సి సిబ్బందికి ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.విశాఖ ఇలవేల్పు అయిన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయురారోగ్యాలు,కరుణ కటాక్షాలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

## 30,35,37వ వార్డుల్లో ఫించన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 31 : 30,35,37వ వార్డుల్లో ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ఫించన్లు పంపిణీ చేసారు.

30వ వార్డు లో వార్డు బాయ్ లైన్ కాలని,37వ వార్డు జబ్బర్ తోట సచివాలయం ఏరియా,35వ వార్డు ప్రసాద్ గార్డెన్స్ హాస్పిటల్ ఏరియాలో ఎమ్మెల్యే ఫించన్లు పంచడం జరిగింది. అలాగే ఆ వార్డులలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిస్కారం దిశగా చర్యలు తీసుకోవాలని జోనల్ కమీషనర్ మల్లయ్య నాయుడు కి సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు ,30వ వార్డు కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం,జనసేన వార్డు అధ్యక్షురాలు యజ్ఞ శ్రీ, తెలుగు దేశం వార్డు అధ్యక్షులు డొకర రమణ,35వ వార్డు మాజీ కార్పొరేటర్ పిల్లి వరలక్ష్మి,గుల్లిపిల్లి అనందయ్య,ఇన్చార్జి శ్రీనివాస్ ,జనసేన వార్డు అధ్యక్షులు లెంకా త్రినాధ్,37 వ వార్డు అధ్యక్షులు గరికిన రవి, తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చిన్న,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులైన యువతీ యువకులకు ఐటీడీఏ ద్వారా శిక్షణకు కృషి.

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 31, ఉత్సాహవంతులైన నిరుద్యోగులైన యువతీ యువకులకు డీఎస్సీ ,ఎస్సై, పోలీస్ మరియు ఇతర గ్రూపులకు సంబంధించిన శిక్షణ ఐటీడీఏ ద్వారా ఇప్పించడాని కి కృషి చేస్తానని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

మంగళవారం భద్రాచలం పట్టణం తాత గుడి సెంటర్లోని గ్రంథాలయమును ఆయన సందర్శించి గ్రంథాలయం లోని గదులను ఉన్న పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయం లో చదువుతున్న యువతీ యువకులను ఏ పరీక్షలు రాయడానికి ప్రిపేర్ అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయం లో చదువుకోవడానికి సరైన పుస్తకాలు అందుబాటు లో లేవని, దాతల సహాయంతో ఈ గ్రంథాలయం నడుస్తున్నదని, డీఎస్సీ, ఎస్సై, ఇతర గ్రూపులు ప్రభుత్వం ప్రవేశ పెట్టినప్పుడు సరిపడా పుస్తకాలు లేక చాలా మంది యువతీ యువకులు ఇబ్బందులు పడుతున్నారని అక్కడ ఉన్న యువకులు పీవో దృష్టికి తీసుకురాగా, గ్రంథాలయానికి విశాలంగా కూర్చొని చదువుకోవడానికి వంద మంది కూర్చొని చదువుకునే విధంగా ఖాళీగా ఉన్న ప్రదేశంలో హాలు నిర్మాణం చేపడతామని, అలాగే మంచినీటి సౌకర్యం, టాయిలెట్లు కూడా నిర్మిస్తామని, చదువుకునే మీటింగ్ హాలులో విద్యుత్ సౌకర్యంతో టేబుల్స్ కుర్చీలు అన్ని సమకూరుస్తామని దానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డి ఈ హరీష్ కు ఆదేశించారు. పనికిరాని చెత్త సామాన్లు ఏమైనా ఉంటే ఐటీడీఏ లో ఖాళీగా ఉన్న రూములో సదురుకోవడాని కి అవకాశం ఇస్తానని అన్నారు. యువతీ యువకులు మాత్రం తప్పని సరిగా వివిధ గ్రూపుల లో ప్రిపేర్ అయ్యి మంచి ఉద్యోగాలు సంపాదించు కోవాలని, ఐ టి డి ఏ వైటిసి ద్వారా మార్చి నుండి తప్పని సరిగా వివిధ రకాల శిక్షణలు ఇప్పించడాని కి ప్రణాళికలు సిద్ధం చేస్తామని అందరూ తప్పని సరిగా వివిధ గ్రూపుల లో శిక్షణ తీసుకోవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో టిఏ శ్రీనివాసరావు, లైబ్రరీ నిర్వాహకుడు జాన్, జేడీఎం హరికృష్ణ, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ మరియు యూత్ పిల్లలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మహారాణిపేట మండల అధ్యక్షునిగా దేవర చంద్రశేఖర్



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 31 : ఈ యొక్క మండల అధ్యక్షుడు ఎన్నిక మండలానికి వచ్చినటువంటి ముఖ్య అతిథి వి ఎన్ బి చక్రవర్తి షిప్పింగ్ డైరెక్టర్ ఆఫ్ ఇండియా మరియు ఆర్ ఓ తలాడి గిరిజ ఆధ్వర్యంలో మరియు జిల్లా మండల నాయకులు సమక్షంలో ఎన్ని జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కన్వీనర్
రూపాకుల రవికుమార్ సీనియర్ మైనార్టీ మోర్చా నాయకులు ఓ . ఆల్బర్ట్ బిజెపి నగర ఉపాధ్యక్షులు
చొక్కాకుల రాంబాబు మైనార్టీ మోర్చా నాయకులు
చితకల రాజు బాబు బిజెపి ఎస్ సి మోర్చా ఉపాధ్యక్షురాలు దశమాంతుల సుశీల మహిళా నాయకురాలు
జి . రామ తల్లి బిజెపి నాయకులు
దశమంతులా శ్రీనివాస రావు
జి . రాజు వంటల అప్పారావు ( ఆరు)
మరియు బూతు అధ్యక్షులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్

### నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుందాం



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 31** : రాత్రి సమయములో పాటించవలసిన ప్రత్యేక మార్గదర్శకాలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా విడుదల చేశారు. ప్రజలు వీటిని పాటించి పోలీస్ వారికి సహకరించవలసినదిగా జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు ,పోలీస్ అధికారులకు,సిబ్బందికి మరియు మీడియా మిత్రులకు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు –జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్.,ప్రజలందరూ బాధ్యతాయుతంగా బంధుమిత్రులతో కలసి ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సరికొత్త విజయాలను అందుకొని అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.జిల్లా ఎస్పీ 2025 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రత్యేక మార్గదర్శకాలను విడుదల చేశారు.మద్యం సేవించి వాహనాలను నడిపిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఉపేక్షించబోమని. మైనర్లు వాహనం నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ నిషిద్ధం.అల్లర్లు సృష్టించిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవు.సైలెన్సర్ లేకుండా తీవ్రమైన రణగొణ ధ్వనులు సృష్టిస్తూ ద్విచక్ర వాహనాలు నడిపితే వాహనం సీజ్ చేస్తాం.ట్రిపుల్ రైడింగ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్ చేయవద్దని యువతకు సూచించారు.గుంపులు, గుంపులుగా తిరుగుతూ ఇతరులను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించినా, మహిళలు, యువతులను వేధించినా, ఈవ్ టీజింగుకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవన్నారు.ప్రభుత్వం నిర్ధేశించిన సమయం వరకు మాత్రమే మద్యం విక్రయాలు జరపాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆయా మద్యం దుకాణాలు, బార్లపైన చర్యలు తీసుకుంటామన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో జన నివాస/సంచార ప్రదేశాల్లో మద్యం సేవించినా, మద్యం మత్తులో డ్రైవ్ చేసినా, ప్రజా రవాణాకు అడ్డంకులు సృష్టించేలా వాహనాలు నడపినా ఉపేక్షించేది లేదన్నారు.ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలలో భాగంగా డిసెంబర్ 31 రాత్రి పోలీస్ అధికారులు, సిబ్బంది ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నారు.వేడుకలు మరియు సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు/మ్యూజిక్, సిస్టంలు ఉపయోగించుట కొరకు తప్పనిసరిగా సంబధిత పోలీస్ అధికారి నుంచి ముందస్తు అనుమతి పొందవలెను.

బహిరంగ పార్టీలు నిర్వహించడం, నృత్యాలు చేయడం, పరిమితికి మించిన ధ్వనితో డీజేలు ఏర్పాటు చేయడం, బాణాసంచా కాలుస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ఇల్లందు సబ్ జైలును సందర్శించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 31,** మంగళ వారం ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ఇల్లందు సబ్ జైలును సందర్శించినారు. అనంతరం పలు రికార్డులు తనిఖీ చేసినారు. ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో వారిని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత పాటించాలని ,ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తాము అని ఈ సందర్భంగా వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు సబ్ జైల్ సూపరెండెంట్ ఎన్. చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ సిహెచ్. భుజరంగ రాజు, సబ్ జైల్ సిబ్బంది కె. శ్రీనివాస్ బి. శాంతి స్వరూప్, టి నవీన్, లీగల్ ఎయిడ్ న్యాయవాదులు కే.ఉమామహేశ్వరరావు ,కీర్తి కార్తీక్ , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద ఆశ్రమంలో గల గోమాతలక్ష్మికి నందిని ఆవు పెయ్య జన్మించింది



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 31 :** వివేకనంద ఆశ్రమంలో గల గోమాత లక్ష్మికి రెండవ ఆవు పెయ్య జన్మించింది. మొదట ఆవు పెయ్యకి సురభి అని నామకరణం చేయగా, ఈ రెండవ పెయ్య కి వివేకానంద ఆశ్రమం వారు నందిని అని నామకరణం చేశారు. ఈ నామకరణానికి అందరిని పిలిచి, తాంబూలాలను అందించారు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ, మనందరికీ గోమాత అంటే లక్ష్మీదేవి అని, అటువంటి లక్ష్మీదేవిని పవిత్రంగా పూజిస్తూ, వాటి పుట్టినరోజులు, నామదేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## మానవతా దృక్పథం చాటుతున్న విశాఖ నగర పోలీసులు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 31 :** పోలీసులన్నా పోలీస్ వ్యవస్థ అన్నా ఎల్లప్పుడూ అరెస్టులు, ట్రాఫిక్ చలాన్లు అనే భావనలో ఉంటారు, కానీ విశాఖ నగర పోలీసులు వాటితో పాటుగా సేవా దృక్పథం, మానవత్వాన్ని కూడా చాటుతున్నారు. అందులో భాగంగా ప్రజల మన్ననలు పొందుతూ డా. శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్., కమిషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదరపు జిల్లా మేజిస్ట్రేట్ దృష్టికి వచ్చిన పై చిత్రంలో విశాఖ నగర పోలీసు శాఖకు చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్ నిస్సహాయ స్థితిలో ఉన్న ఒక వృద్ధురాలిని చూసి, చలించి మానవత దృక్పథంతో ఆమె వద్దకు వెళ్లి తినడానికి ఆహారం, నీళ్లు అందించారు. సదరు హెడ్ కానిస్టేబుల్ సేవను ఫోటోలు తీసిన స్థానిక ప్రజలు సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెడుతూ తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రైతు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం.

- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 31,** రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలం పరిధిలోని మిట్టగూడెం లో డి సి ఎం ఎస్ ద్వారా ఏర్పాటైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం కొత్వాల సందర్శించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ధాన్యం విక్రయించిన ప్రతి రైతుకు ప్రభుత్వం మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు ప్రభుత్వ బోనస్ కూడా వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు.

రైతుల సంక్షేమానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని కొత్వాల అన్నారు. రైతు శ్రేయస్సే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని అన్నారు. ఒకే దఫా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు. రైతులకు ధాన్యం క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నదని, త్వరలోనే రైతు భరోసా పథకం చేపట్టనున్నదని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్రం ఇంచార్జి, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్నూరు కాపులు అన్నీ రంగాల్లో రాణించాలి.

రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 31,** మున్నూరు కాపు కులస్థులు అన్నీ రంగాల్లో రాణించి, సేవా కార్యక్రమాలు చేయాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలం పరిధిలోని మొండికుంట గ్రామంలో సోమవారం అశ్వాపురం మండల మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను కొత్వాల ఆవిష్కరించారు. నూతన సంవత్సరం కేక్ ను కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్థులు ఎలాంటి విభేదాలు లేకుండా ఐకమత్యం తో ముందుకు సాగాలన్నారు. తానెప్పుడూ మున్నూరు కాపులకు అందుబాటులో ఉంటాననీ, వారికి తన వంతు సహకారం అందిస్తానని కొత్వాల అన్నారు.

కొత్వాలను ఘనంగా సన్మానించిన మున్నూరు కాపు సంఘం.

ఈ సందర్భంగా అశ్వాపురం మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కమటం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్వాల ను శాలువా, బొకే, మొమెంటో లతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కమటం వెంకటేశ్వరరావు, గౌరాధ్యక్షులు ఆసా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కాసరబాధ రాములు, కోలా నాగేశ్వరరావు, పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, తోట శ్రీనివాసరావు, పులి సత్యనారాయణ, మాలోత్ కోటి నాయక్, కమటం సురేష్, ఆవుల రవి, నల్లపాటి సత్యనారాయణ, యువజన సంఘం అధ్యక్షులు పర్వత సురేష్, మండల కార్యవర్గ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలి.

**అర్థనగ్న ప్రదర్శన చేసి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేసిన వాలంటీర్లు.**




**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 31,** ఎటపాక మండలం లో గత ప్రభుత్వంలో పనిచేసిన వాలంటీర్లను తక్షణమే విధులోకి తీసుకోవాలని వాలంటీర్ల సమస్యలను పరిష్కరించాలని ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం వాలంటీర్లకు 10,000 వేతనం ఇచ్చి వీదులోకి తీసుకుంటానన్న హామీని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో అర్థ నగ్న ప్రదర్శన చేసి ఎంపీడీ వో కార్యాలయం ముందు ధర్నా చేసి ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు., ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దేగల మాధవ రావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల తో ఎట్టి చాకిరి చేయించుకుని అతి తక్కువ వేతనం చెల్లించి వారిని మోసం చేసిందని విమర్శించారు ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే వాలంటీర్ల ను కొనసాగిస్తానని వాలంటీర్లకు పదివేల వేతనం చెల్లిస్తానని హామీని నిలబెట్టుకొని వాలంటీర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎస్సీ కులగణనపై 7వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ

- జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 31** : ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 07వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తెలిపారు. డిసెంబర్ 31వ తేదీతో గడువు ముగియనుండటంతో మరొక వారం రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఓపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జనవరి 7వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 11వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 17వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత ప్రక్రియను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని ప్రకటన ద్వారా ఆదేశించారు.

## నెహ్రూ కప్ లో ఆర్ సి సి, సూపర్ స్ట్రైకర్స్, గని లెవెన్ జట్ల విజయం.

- నెహ్రూ కప్ చారిత్రాత్మకం.
- వరలక్ష్మి, చైర్మన్ డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 31,** భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో తాళ్లూరి భారతీదేవి స్మారక 29 వ నెహ్రూ కప్ క్రికెట్ పోటీలలో ఉదయం బి ఎఫ్ సి భద్రాచలం, ఆర్ సి సి పాల్వంచ జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన బిఎస్సి జట్టు 14 ఓవర్లలో 9 కోల్పోయి 92 పరుగులు చేసింది. 93 పరుగులు విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన ఆర్ సి సి పాల్వంచ జట్టు 93 పరుగులు చేసి విజయం సాధించారు. ఈ జట్టులోని వెంకీ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. మధ్యాహ్నం జరిగిన రెండో మ్యాచ్లో సూపర్ స్ట్రైకర్స్ జట్టు భీమడోలు జట్టుపై విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన సూపర్ స్ట్రైకర్స్ జట్టు 14 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 136 పరుగులు సాధించారు. ఈ జట్టులోని సాయిచంద్ 46 బంతుల్లో 70 పరుగులు, భరత్ 31 పరుగులు సాధించారు. భీమడోలు జట్టు 6 వికెట్లు కోల్పోయి 80 పరుగులు చేసి పరాజయం పాలయ్యారు. సాయంత్రం జరిగిన మూడో మ్యాచ్లో గని లెవెన్ హైదరాబాద్ జట్టు, చింతూరు లెవెన్ జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన గని లెవెన్ జట్టు 14 ఓవర్లలో 149 పరుగులు చేశారు. ఈ జట్టులోని జి.ఎస్.కె 37, శ్రీనాథ్ 36 పరుగులు సాధించారు. 150 పరుగుల విజయలక్ష్యం తో బ్యాటింగ్ ప్రారంభించిన చింతూరు జట్టు కేవలం 109 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికైన సాయి కృష్ణారెడ్డికి డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ వరలక్ష్మి, సాయిరాం, వి. రాజశేఖర్, హర్షిణి, వి చంద్రశేఖర్, డాక్టర్ వాసవి లు ట్రోఫీ ని అందించారు. ఈ కార్యక్రమం లోని హురుఖ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాస్, సెక్రటరీ సలీం, కోశాధికారి కుంచాల సదానందం, కమిటీ సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సరములో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

సంగిశెట్టి క్రిస్టఫర్



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలాజీ డిసెంబర్ 31** :2025 నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్.ఒక ప్రకటనలో తెలిపారు ఆయన మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు ఒకవేళ ప్రభుత్వం ఉద్యమకారుల ఆశయాలు నెరవేరిస్తే మరో 20 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం ఖాయమన్నారు జార?ండ్ రాష్ట్రం తరహాలో వెంటనే హామీలను అమలు చేయాలన్నారు

## అశ్వాపురంలో పర్యటించిన రాష్ట్ర మార్క్ పేడ్ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాసరావు



**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 31,** మండల పరిధిలోని మిట్టగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ను సందర్శించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీ సీ ఏం ఎస్ ఛైర్మెన్ కొత్వాల శ్రీనివాస్ రావు. అధికారుల సిబ్బంది పాల్గొన్నారు

## వాల్ క్యాలెండర్ల ఉచిత పంపిణీ అభినందనీయం.

- ఏ.ఐ.ఎల్.యు. కృషిని ప్రశంసించిన జిల్లా జడ్జి.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 31, ప్రతి ఏడాది ప్రచురిస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన ఆరు పేజీల 2025 సంవత్సరపు క్యాలెండర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాలులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు తమ పని ప్రణాళికను సిద్ధం చేసుకోవడంలో ఏ.ఐ.ఎల్.యు. క్యాలెండర్ ఉపయోగ పడుతుందని, వాల్ క్యాలెండర్లు ముద్రించి, న్యాయవాదులకు ఉచితంగా పంపిణీ చేయటం అభినందనీయమని ఏ.ఐ. ఎల్. యు. కృషిని ప్రశంసించారు. ఈ వాల్ క్యాలెండర్ లో కోర్టు పనిదినాల వివరాలతో పాటు, తెలుగు తిథులు, ఇతర పండగల వివరాలతో, కుటుంబం మొత్తానికి పనికి వచ్చే విధంగా ఉన్నదన్నారు. తొలుత ఏ.ఐ. ఎల్.యు. కోర్టు కమిటీ అధ్యక్షులు కె. పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా జడ్జి ప్రసంగించారు.

తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు, ఏ.ఐ.ఎల్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ వికేంద్రీకరణకు ఏ.ఐ.ఎల్.యు. కట్టుబడి ఉందని, కక్షిదారుల చెంతకు కోర్టులను తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఈ సమావేశంలో న్యాయమూర్తులు బి. రామారావు, ఏ.సుచరిత, బార్ అధ్యక్షుడు ఎల్.సత్యనారాయణ పాల్గొనగా, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ స్వాగతం పలికారు. అనంతరం వాల్ క్యాలెండర్ ను జిల్లా జడ్జి అవిష్కరించగా, ప్యాకెట్ క్యాలెండర్ ను కొల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎల్.యు. జిల్లా బాధ్యులు జె.శివరాం ప్రసాద్, పి. కిషన్ రావు, రావిలాల రామారావు, జి.కె. అన్నపూర్ణ, జి. సునంద, అరికాల రవి కుమార్, ఉప్పు అరుణ్, తెల్లబోయిన రమేష్, పిట్టల రామారావు, శ్రీరాముల రవి, బార్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు తోట మల్లేశ్వర్ రావు, ఎస్.ప్రవీణ్ కుమార్, దూదిపాల రవి కుమార్, సాదిక్ పాషా, నల్లమల ప్రతిభ, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పి.వి.డి. లక్ష్మీ, లావణ్య, విశ్వ శాంతి సీనియర్ న్యాయవాదులు ఉదయ భాస్కర్ రావు, వై. బాబురావు, వి.వి.సుధాకర్ రావు, వి. నాగిరెడ్డి, ఆర్. విజయ్ కుమార్, పి.గణేష్ బాబు, ఏ. రాం ప్రసాద్, జి. రామచంద్రా రెడ్డి, జె. పద్మనాభ రావు, వెల్లంకి వెంకటేశ్వర రావు, భాగం మాధవ రావు, డి. రమేష్, ఎస్. విజయ భాస్కర్ రెడ్డి, ఎల్.వి. దుర్గ రావు తదితరులు పాల్గొన్నారు.

## సబ్జెక్టు టీచర్ లేక విద్యార్థులకు తప్పని ఇబ్బందులు..

### విద్యార్థులకు తప్పని ఇబ్బందులు స్పందన లేని అధికారులు..

### మాతృభాష బోధించకపోతే పాఠాలు ఎలా అర్థం అవుతుంది..?

### ఎఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్ డిమాండ్



సి కే న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 31:జిల్లేడు చౌదరిగూడెం: అన్ని సబ్జెక్టులు రోజు చెబితేనే విద్యార్థులకు అర్థం అయ్యేది తక్కువ అలాంటిది,ఒక సబ్జెక్టు టీచర్ లేకుంటే, అందులోను మన మాతృభాష తెలుగు బోధించకపోతే ఏం అర్థం అవుతుంది? పరీక్షలలో ఉత్తీర్ణులవుతారు. అసలే ఈ మధ్యన తెలుగు పరీక్షలో తప్పుతున్న(ఫెయిల్)ఎక్కువ అవుతున్నారు...విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ ఇన్చార్జ్ ఆకాష్ నాయక్ నియోజకవర్గం నాయకులు పాఠశాలను సందర్శించి, విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలిపిన వివరాల ప్రకారం... జిల్లేడు చౌదరి గూడెం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10 వరకు మొత్తం 356 మంది విద్యార్థులు ఉన్నారు. కానీ,తెలుగు ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థుల కోరిక మేరకు గుర్రంపల్లి పాఠశాల నుండి వారానికోసారి వచ్చి తెలుగు సబ్జెక్టు బోధించి వెళ్తున్నారని, తద్వారా పాఠలు జరగక ఇబ్బందులకు గురైతున్నామని విద్యార్థులు,విద్యార్థి సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డిప్యూటేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయురాలు తిరిగి రావాలి..

సబ్జెక్టు బోధించే వాళ్ళు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న దానిపై విద్యార్థి సంఘం నాయకులు,మీడియా,సంబంధిత ఉపాధ్యాయులను సమాచారం అడగగా,,, డిప్యూటీషన్ పై వెళ్లిన ఉపాధ్యాయురాలు పై అధికారుల పైరవీలతో విషయంలో జిల్లా కాకుండా స్టేట్ నుండి పంపినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా సబ్జెక్టు టీచర్ లేకుంటే విద్యార్థుల పరిస్థితి ఏంటని మీడియా ద్వారా ఆకాష్ నాయక్ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా డిప్యూటీషన్ వెళ్లిన తెలుగు టీచర్ ను తిరిగి ఇదే పాఠశాలకు వచ్చేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు..లేనిచో విద్యార్థులతో,తల్లిదండ్రులతో కలిసి మండల కేంద్రంలో ధర్నా చేయడం జరుగుతుందని ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ ఇన్చార్జ్ ఆకాష్ నాయక్ నియోజకవర్గం నాయకులు హెచ్చరిస్తున్నారు. మరి సంబంధిత అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో అని ఆవేదన వ్యక్తం చేసారు..

## బీసీల ఉన్నతికి కృషి చేసింది టిడిపి పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 31 : టీడీపీ బిసిల పార్టీ బిసి లకు ఉన్నతి పాటు పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక బిసిగా నన్ను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని చెప్పారు రాష్ట్ర పోలీస్ డిజిపి గా ద్వారకా తిరుమల రావు బిసి ఉన్నారు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి గా విజయానంద ఒక బిసి ఉన్నారు. కేంద్ర మంత్రి రామోహనాయుడు ఒక బిసి ఉన్నారు.ఇక కాబినెట్ లో ఏభై శాతం బిసి లు మంత్రులు గా ఉన్నారు. టిక్కెట్లు ఇచ్చిన విషయంలో

శాసన సభ్యులు ఐన వారిలో అరవై శాతం పైగా బిసి లకు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం.జిల్లా ఇంచార్జి లు కూడా బిసి లకు పట్టం కట్టిన పార్టీ టిడిపి , కూటమి పార్టీలు ఇక వైసీపీ ఐదేళ్లలో నాలుగు రీజినల్ కోర్డినేటర్ లు వారి సామాజిక వర్గం వారినే పెట్టారు

మంత్రులు, చివరికి డిజిపి , సి ఎస్ , ఐఏఎస్ లు కూడా రెడ్డి అనే పదం వినిపించింది కనిపించింది పాలించింది.

అటువంటి వైసిపి నేతల అవ్వాక్కులు, చెవాకులు పలికేది.చివరికి ఈ రోజు కూడా వైసిపి రీజినల్ కోర్డినేటర్స్ విజయసాయి పెద్దిరెడ్డి సుబ్బారెడ్డి సజ్జల రెడ్డి ల మీదే పార్టీ నడిపిస్తున్నారు.వైసిపి పాలనలో బిసి నాయకులను అనగతొక్కే ప్రయత్నం చేశారు.

బీసీ నాయకులకు నమ్మకం ఇవ్వలేదు.

అధిక శాతం బిసి ల అసైన్ భూములు కొట్టేశారు.కూటమి ప్రభుత్వం బీసీ లకు రక్షణ చటం ప్రవేశ పెట్టారు.అమర్నాథ్ గౌడ్ ను చంపారు.బీసీ నాయకులను హింసలు పెట్టారు.కూటమి ప్రభుత్వం తోనే న్యాయం జరుగుతుంది.దోపిడి చేసిన సిఎంగా జగన్ పేరు చెప్పుకుంటున్నారు.అడ్డగోలుగా సంపాదించిన వ్యక్తి గా జగన్ పేరు చెప్పుకుంటున్నారు.మంత్రి పదవి కంటే రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు

గొప్ప పదవి.కొండపల్లి శ్రీనివాస విషయంలో తప్పుడు ప్రచారాలను స్వయంగా మంత్రి ఖండించారు. అసమర్థత, అవినీతి,ఆరోపణలు మీద తప్ప మంత్రులు మార్పు ఆలోచన ఉండదు ,కానీ ఇప్పుడు ఏ మంత్రి పదవులు మార్పు ఉండదు.స్థానిక సంస్థలో నాలుగేళ్లు వరకు పదవి కాలం ఉంటుంది కనుక ..ఆ సమయం పూర్తి ఐన తరవాత ఆలోచన చేస్తాం మేం ఉచిత బస్ ప్రయాణం హామీ త్వరలో నిలబెట్టుకుంటాం.కొత్త సంవత్సరం లో విశాఖలో ఆర్థిక ప్రగతి సాధించే రీతిలో నడుపుతాం చాలా మంది కూటమి లో చెరడానికి వస్తున్నారు..మామూడు పార్టీ లు మాట్లాడుకుని నిర్ణయాలు తీసుకుంటాం.రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలోనే ఒక సువర్ణ అక్షరాలతో లిఖించేలా భారీ మెజారిటీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీలు మన విశాఖ జిల్లా నుంచి నమోదు కావడం ఒక గొప్ప విషయం.రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ గాజువాక, భీమిలి.. పెందుర్తి నియోజకవర్గాలు విశాఖ జిల్లాలోనే ఉండడం.. ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఏ స్థాయిలో మద్దతు పలికారు చాటి చెప్పే విషయం.ప్రజలు నమ్మకం పెట్టుకున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 4000 రూపాయలు పెన్షన్ చేశారు.ఒకటో తారీకు సెలవు అయితే.. 31 వ తారీకు పెన్షన్ ఇస్తున్నారు.ఇక రాజకీయంగా బీసీ లుకు సముచితఇచ్చింది టిడిపి .

సీట్లు పదవులు విషయంలో టిడిపి నే బీసీ లకు వెన్ను దన్నుగా నిలిచిందన్నారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోలమర శెట్టి శ్రీనివాసరావు లీగల్ సెల్ నాయకులు పతివాడ గిరిధర్ టిడిపి నాయకులు రాజమండ్రి నారాయణ పొడుగు కుమార్ ఆరేటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ నాయకత్వాన్ని నమ్ముతున్న ప్రజలు

- కేశంపేట్ మండలంలోనీ పలు గ్రామాలలో బిజెపి బూత్ కమిటీల ఎన్నిక
- గ్రామాలలో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ఆదరణ
- కుమ్మరి మహేష్ మరియు కారెడ్ల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ కమిటీలు ఎన్నికలు



సి కే న్యూస్ షాద్ నగర్ : డిసెంబర్ 31:కేశంపేట మండలంలోనీ సంగెం, పుట్టోనిగూడ,లేమామిడి ,సుందరాపూర్, కకునూరు, కొండారెడ్డి పల్లి, తొమ్మిది రేకుల, లింగంధన,గ్రామాలలో బూత్ అధ్యక్షులు లను ఎన్నుకోవడం జరిగింది.

కొండారెడ్డి పల్లి గ్రామంలో 116,117 బూతులకు అధ్యక్షులుగా ఉదిత్యాల శ్రీశైలం, కానం సందీప్ గౌడ్ లను మరియు

తొమ్మిది రేకుల గ్రామంలో 128,129 బూత్ లలో లాలమోని యాదయ్య,తంగళ్లపల్లి సురేష్ చారిలను ,కాకునూరు గ్రామంలో 126,127 ఉప్పరి సుదర్శన్,జెట్టురి గోపాల్ రెడ్డి లను,సుంధరాపూర్ గ్రామం లో 122 మల్లారెడ్డినీ,సంగెం గ్రామంలో 147 యాదగిరి గౌడ్ నీ,

పుట్టొని గుడ గ్రమంలో 148 అజయ్ కుమార్ నీ,లేమామిడి గ్రామంలో 133,134 రాఘవేందర్ , శేఖర్ రెడ్డి లను అధ్యక్షులుగా నియమించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కానం ఉదయ్ ,చౌడం శ్రీను, కల్వ కోలు తిరుపతి, శివ చారి,బుషమొని కృష్ణయ్య , పల్లె అశోక్,మహేందర్,చందు,శ్రీకాంత్ రెడ్డి,శ్రీను, శ్రీకాంత్,అల్లం ప్రతాప్ రెడ్డి,రాఘవేందర్, వరదారెడ్డి, జెట్టూరి జైపాల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ రేతి ఫైల్ బస్ స్టేషన్ కంట్రోలర్స్ పదవి విరమణ



సి కే న్యూస్, గంజి వాసుదేవ్ సికింద్రాబాద్ : టీ జి ఎస్ ఆర్ టి సి, రేతి ఫైల్ బస్ స్టేషన్ లో మంగళవారం కోసన రాములు, బి డి రావు, బి ఆర్ రెడ్డి కంట్రోలర్స్ పదవి విరమణ సందర్భంగా పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఎస్ భీమ్ రెడ్డి డిప్యూటీ ఆర్ ఎం ( ఓ) సికింద్రాబాద్, రాణి గంజ్ డిఎం ఏ శ్రీధర్ పాల్గొని వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సికింద్రాబాద్ డిప్యూటీ ఆర్ ఎం ఓ ఎస్ భీమ్ రెడ్డి మాట్లాడుతూ కంట్రోలర్స్ గా వారి యొక్క విశిష్ట సేవలను అందించారని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఆర్ బి ఎస్ లో పనిచేయడం ప్రత్యేకత గా భావిస్తారని అని అన్నారు, పదవి విరమణ పొందిన తర్వాత గడిపే జీవితము ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా గడపాలని అందరి తరపున భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు, అదేవిధంగా పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్, ఎస్ ఎం ఇంచార్జ డి హంసమ్మ మరియు కంట్రోలర్లు ఎస్ టి రావు, సిద్ధ జంగయ్య , యూసఫ్, సోషల్ వర్కర్ యాప్రాల్ నర్సింగరావు , మిథున్ మరియు ఆర్టీసీ సిబ్బంది పాల్గొని విజయవంతముగా నిర్వహించడం జరిగినది.

## ఆస్పత్రి నిర్వహణ నిర్లక్ష్యంపై కూనంనేని ఆగ్రహం.



- వైద్యుల కొరతపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా.
- విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని.
- రామవరం మాతాశిశు ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 31,కొత్తగూడెం పట్టణంలోని రామవరం ఏరియా మాత శిశు ఆస్పత్రి నిర్వహణ నిర్లక్ష్యంపై కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అయన ఆకస్మికంగా సందర్శించారు. వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం, ల్యాబ్ మూసివేసి ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సిబ్బంది కొరత ఉన్నప్పటికీ విధుల్లో ప్రస్తుతం వున్నా సిబ్బంది అందుబాటులో లేకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుండటం సరిది కాదన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సరైన సేవలు అందకపోవడం వల్లే గత ఏడాది 400 కాన్పులకు గాను 150కి పడిపోయిందని, ఈ నిర్లక్ష్యం పేదలకు అన్యాయం చేయడమేనని అన్నారు. 16 మంది వైద్యులు ఉండాల్సిన ఆస్పత్రిలో కేవలం ఇద్దరు వైదులు మాత్రమే ఉండటంపై ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రేడియాలజీ, ల్యాబ్ నిర్వహణ అస్థ వ్యస్థ%శ%గా ఉందని, దీన్ని సరి చేయాల్సిన బాధ్యత జిల్లా వైద్యశాఖ అధికారులపై ఉందన్నారు. ఆస్పత్రి సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి, వైద్యశాఖ మంత్రికి నివేదిస్తామని తెలిపారు. కూనంనేని వెంట నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, లగడపాటి రమేష్, ఖయూమ్, తూముల శ్రీను తదితరులు వున్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్) ,డిసెంబర్ 31,జిల్లా ప్రజలకు, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవంత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో గడపాలని, కులమతాలకతీతంగా ప్రజలు కలిసిమెలిసి జీవించి సమాజంలో శాంతిని నెలకొల్పే విధంగా నడుచుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసేదిలేదని, ప్రభుత్వంతో కోట్లాది నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలకు కావాల్సిన మౌలికవసతుల కల్పనకు నిరంతరం కృషి జరుగుతుందని తెలిపారు.

## పెండ్లి రోజు శుభ సందర్భంగా ...

- అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ
- నిర్వహించిన కేశంపేట మండలం మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

సి కె న్యూస్ షాద్ నగర్: డిసెంబర్ 31 : షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోనీ స్థానిక శివమారుతి అయ్యప్ప గీత మందిరంలో అయ్యప్ప స్వాములకు ప్రతిరోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు కేశంపేట మండల మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ...అత్యంత కఠిన నిష్టతో, స్వామివారిని ఆరాధించి ప్రతినిత్యము పూజలు చేస్తూ, ప్రతి మండల పూజలలో పాల్గొంటూ అయ్యప్ప స్వామి ఆరాధిస్తూ శబరిమలకు వెళ్లి వచ్చేంతవరకు స్వామిని సేవిస్తూ ఉండే అయ్యప్ప స్వాములకు ఒకరోజున బిక్ష ఏర్పాటు చేయడం అత్యంత పుణ్యఫలం మరియు సంతోషకరం. అలాంటి అయ్యప్ప స్వాములు అన్నా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఈరోజు తమ వివాహ దినోత్సవ సందర్భంగా నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు. అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమంలో అశేష అయ్యప్ప భక్తజన సందోహంతో పాటు, పలువురు నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# ఉక్కుపాదం మోపుతున్న రెవెన్యూ అధికారులు



**సి .కె .న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ షౌకత్ అలిబీ:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో జోరుగా సాగుతున్న ఇసుక దందా పై పలుసార్లు అరోపణలు వస్తున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు బూర్గంపహాడ్ మండలం లోని ఉప్పుసాక కాలని సమీపంలో కిన్నెరసాని నది ఒడ్డున అక్రమంగానిల్వ ఉంచిన సుమారు 20 లారీల ఇసుకను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. అక్రమ ఇసుక మరియు మట్టి తోలకాలు జరిపితే అలాంటి వారిపైన ట్రాక్టర్స్ లారీ ఓనర్ల పైన కూడా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన బూర్గంపహాడ్ తాసిల్దార్ ముజాహిద్.

## హమాలీల సమ్మెకి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

**జనవరి 1 నుండి సమ్మె లోకి వెళ్తున్నట్లు అధికారులకు సమ్మె నోటీస్ అందజేత.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 31,**
జీసిసి, సివిల్ సప్లై హమాలీలె వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 1 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు జీసిసి జిల్లా మేనేజర్ శ్రీ సమ్మయ్య, భద్రాచలం మేనేజర్ జయరాజ్ కి జీసిసి హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ, సిఐటియు ఆద్వర్యం లో భద్రాచలం లో సమ్మె నోటీసు అందించారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.జె. రమేష్ మాట్లాడుతూ 2024 జనవరి 1 నుండి కొత్త రేట్లు అమలులో రావాల్సినదాని కి జరగాల్సిన ఒప్పందం చాలా ఆలస్యంగా పది నెలల తర్వాత గత అక్టోబర్ నెల లో జరిగిందని అన్నారు.సివిల్ సప్లై, జీసీసి ఉన్నతాధికారుల సమక్షం లో రేట్ల ఒప్పందం, బోనస్ ఒప్పందం,స్వీట్ బాక్స్ ల ఒప్పందం,క్లాత్ స్టిచ్చింగ్ ఒప్పందం యూనియన్ నాయకత్వానికి, ఉన్నతాధికారులకు చర్చలు జరిగి ఒప్పందాలు జరిగాయని,ఈ ఒప్పందాల అమలులో గత 10 నెలల కాలంగా రావాల్సిన వాటన్నింటినీ ఏరియర్స్ రూపం లో ఇస్తామని కూడా అంగీకరించారని అన్నారు.

స్వయాన ప్రభుత్వమే చేసిన ఒప్పందాన్ని ప్రభుత్వమే ఉల్లంగించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఒప్పందం అమలు కోసం గత మూడు నెలలుగా ప్రభుత్వానికి రాయబారాలు చేసినా,దశల వారీగా ఆందోళనలు చేసినా ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు. ఈ నేపథ్యం లో అనివార్య మై పరిస్థితుల్లో నిరవధిక సమ్మె లోకి కొత్త సంవత్సరం జనవరి మొదటి తేది నుండే వెళ్తున్నామని,సమ్మె కి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. హమాలీ కార్మికుల సమ్మె కి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో జీసిసి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుబ్రమణ్యం, సీఐటీయూ నాయకులు గడ్డం స్వామి, బండారు శరత్ బాబు,హమాలీ యూనియన్ నాయకులు ప్రసాద్, ఉప్పలయ్య,శ్రీను తదితరులు ఉన్నారు.

## తప్పిపోయిన యువతిని కుటుంబం చెంతకు చేర్చిన మహారాణి పేట పోలీసులు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 31 :** మహారాణి పేట పోలీస్ స్టేషన్ కి ఒక యువతి కనిపించడం లేదని వచ్చిన పిర్యాదు మేరకు మహారాణి పేట పోలీసులు తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టగా ఈ రోజు సదరు యువతి యొక్క ఆచూకీ కనిపెట్టి ఆమె కుటంబ సభ్యులుకు క్షేమంగా అప్పగించడమైనది. డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ మహారాణి పేట పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## వలిగొండ మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు.




**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కంచనపల్లి రేసు బుచ్చిరెడ్డి.**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిషాలు కృషి చేసే గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి గ్రామ ప్రజలకు వలిగొండ మండలం గ్రామ ప్రజలకు నూతన సంవత్సరం 2025 నూతన సంవత్సరం ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేకంగా నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపినారు.

## వలిగొండ మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు.

- మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ టేకుల సోమవారం.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో గ్రామ మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిషాలు కృషిచేసె నాయకులు రేఖల ప్రభాకర్ టేకుల సోమారం గ్రామ ప్రజలకు వలిగొండ మండలం గ్రామ ప్రజలకు నూతన సంవత్సరం 2025 నూతన సంవత్సరం ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులతో భారీ ర్యాలీ



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థినీ విద్యార్థులతో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఆడపిల్లల రక్షణ మన అందరి బాధ్యత అంటూ నినాదాలు చేసుకుంటూ విద్యార్థులు ఎన్టీఆర్ సర్కిల్ నుండి ర్యాలీ ప్రారంభించారు. బృణ హత్యలు నశించాలని, ఆడపిల్లల పట్ల వివక్ష పనికిరాదని, వారి పట్ల దుర్మార్గాలు నశించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

55 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శ్రీ ఆర్. శ్రావణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆడపిల్లల పట్ల వివక్ష పనికిరాదని వారిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, అన్ని రంగాలలో స్త్రీలు రాణిస్తున్నారని, వారి ఎదుగుదలకు అభివృద్ధికి ప్రతి ఒక్కరు మరియు ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. దురాగతాలకు పాల్పడితే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శ్రీ ఆర్ శ్రావణి, శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య, పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి నివేదిత, డీన్, ప్రైమరీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిసెంబర్ లో 107 శాతం బొగ్గు ఉత్పత్తి: ఏరియా జిఎం దుర్గం రామచందర్

**సికే న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 31,**డిసెంబర్ నెలలో 107 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని తెలిపారు. మంగళవారం మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జిఎం దుర్గం రామచందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ...డిసెంబర్ నెలలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 11 లక్షల 58 వేలు టన్నుల లక్ష్యం గాను 12 లక్షల 39 వేల 334 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామని తెలిపారు. 2024 లో ఏప్రిల్ నుండి డిసెంబర్ 31 వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 92 లక్షల 97 వేల 500 టన్నుల లక్ష్యానికి గాను 85 లక్షల 74 వేల 927 టన్నులు,92 శాతం సాధించమన్నారు. ఈ నెలలో ఏరియా 10 లక్షల 81 వేల 431 టన్నులను రవాణా చేసామన్నారు. ఈ సంవత్సరం లో ప్రోగ్రెస్సివ్ 82 లక్షల 35 వేల 210 టన్నులు రవాణా చేశామన్నారు. ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 15 లక్షల 50 వేల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 91% తో 14 లక్షల 07 వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందన్నారు. 125




లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 98 లక్షల 58 వేల క్యూబిక్ మీటర్లు 79% ఓబి వెలికి తీశామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం డి శ్యామ్ సుందర్, ఏజిఎం (సివిల్) డి వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజినీర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ప్రజాస్వామ్యాన్ని లౌకిక విలువల్ని కాపాడండి




- **ఐలు ప్యాకేట్ క్యాలెండర్ ఆవిష్కరణ**

**సి కె న్యూస్ మండల ప్రతినిధి బాలరాజు డిసెంబరు 31 :**
బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరినాథ్ గౌడ్, ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి పిలుపు
సేవ్ డెమోక్రసీ సేవ్ కాన్స్టెన్సీ లౌకిక విలువలను కాపాడాలనే నినాదంతో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐ లు ముద్రించిన ప్యాకెట్ క్యాలెండర్ ను భువనగిరి బార్ అసోసియేషన్ ముందు ఆవిష్కరించడం జరిగింది అనంతరం జరిగిన సమావేశంలో భువనగిరి భార్ సోసియేషన్ అధ్యక్షులు, బబ్బూరి హరినాథ్, ఆల్ ఇండియా లాయర్స్ ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ రాజ్యాంగం కానిస్టిట్యూషన్ రెండు ప్రమాదం లో పడ్డాయని రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉన్నదని ముఖ్యంగా న్యాయవాదులు ప్రధాన భూమిక పోషించాలని వారు అన్నారు న్యాయవాదులు రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి, 2019 తర్వాత తెలంగాణ బార్ కౌన్సిల్ లోఎన్రోల్ చేసుకున్న అడ్వకేట్ అందరికీ హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని జూనియర్ న్యాయవాదులకు 5000 స్కాలర్షిప్ ఇవ్వాలని వారు కోరారు

ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో, కల్లూరి రవీందర్ రెడ్డి విజయభాస్కర్ రెడ్డి నక్కల మల్లేశం వారల నర్సిరెడ్డి, బొబ్బల కేశవరెడ్డి,నిసంగి విద్యాసాగర్, పాశం శ్రీధర్ ఐలు జిల్లా సహాయ కార్యదర్శి బోల్లెపెల్లి కుమార్, సీసా శ్రీనివాస్,చింతల రాజశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్, ఎండి నిహాల్ గడీల నవీన్ కుమార్, రవికుమార్, పిడుగు ఐలయ్య చింతల రాజు ముద్దసాని చంద్రశేఖర్ రెడ్డి ఐరేని కృష్ణ, మహేష్ సురేష్, కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## వలిగొండ మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు.

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ బొడిగె నరసింహ .**




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 31.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిషాలు కృషి చేసే బొడిగ నరసింహ గ్రామ ప్రజలకు వలిగొండ మండలం గ్రామ ప్రజలకు నూతన సంవత్సరం 2025 నూతన సంవత్సరం ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు.

## నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముంగిట్లో ముగ్గులు



**కలిదిండి, సి కె న్యూస్** నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మహిళలు ముంగిట్లో ముగ్గులు వేసి రంగులు దిద్ది అందమైన ఆకారాలలో వేసి ముగ్గులలోని చిత్రాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కలిదిండి సెంటర్లో కలిదిండి సొసైటీ మాజీ అధ్యక్షురాలు వూర కళ్యాణి, వనిత క్లబ్బు మాజీ అధ్యక్షురాలు నీలి మాధవి నివాసాల వద్ద ముంగిట్లో వేసిన ముగ్గులు ఎంతో అద్భుతంగా ఆకట్టుకున్నాయి.

# మళ్లీ కవ్విస్తున్న చైనా

భారత్ అభివృద్ధి చెందుతున్న విషయాన్ని చైనా జీర్ణించుకోలేకపోతోంది భారత్‌ను ఇబ్బందులు పెట్టే చర్యలకు చైనా సిద్ధమవుతోంది. ఒకవైపు భారత్ సరిహద్దు దేశాలను చంకనెత్తుకొని, రెచ్చ గొడుతూనే.. మరోవైపు, భారత్‌ను పరోక్షంగా ఇబ్బందులు పెట్టే చర్యలు చేస్తోంది. భారత సరిహద్దుకు సమీపంలో బ్రహ్మపుత్ర నదిపై ప్రపంచంలోనే అతి పెద్ద హైడ్రోపవర్ డ్యామ్‌ను నిర్మిస్తోంది. దీనితో, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలైన అసోం, అరుణాచల్‌ప్రదేశ్‌లు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. చైనా వంకర బుద్ధి ఎప్పటికీ మారదేమో అన్నట్లే ఉంది. స్నేహం నటిస్తూనే గోతులు తీయడంలో చైనా చాకచక్యంగా వ్యవహరిస్తోంది. ఇటీవల, భారత్, చైనా బోర్డర్‌లో ఉన్న ఉద్రిక్తతలపై శాంతి ఒప్పందానికి ఒకే చెప్పిన చైనా.. ఆ తర్వాత, తన అసలు రూపాన్ని బయటపెట్టింది. ఇప్పటికే పాకిస్తాన్‌తో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్న చైనా.. భారత్‌ను ఇబ్బంది పెట్టే విధంగా పాకిస్తాన్ నడుచుకోడానికి ఉసిగొల్పుతుంది. తాజాగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న అంతర్గత సమస్య వెనుక కూడా చైనా కుట్ర దాగి ఉందనీ.. భారత్‌తో ఉన్న సత్సంబంధాలు క్షీణించేలా చైనా పావులు కదిపిందనే ప్రచారం జరుగుతోంది. మాల్దీవుల్ని, శ్రీలంకను కూడా కంట్రోల్ చేసే దిశగా చర్యలు చేపట్టింది.ఒకవైపు భారతదేశం చుట్టూ ఉన్న దేశాలతో వ్యాపార, వాణిజ్య, దౌత్యపరమైన సత్సంబంధాలను కొనసాగిస్తూ ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తూనే.. మరోవైపు యుద్ధం వస్తే భారత్‌ను ఇక్కట్లకు గురి చేసే కీలక నిర్ణయాన్ని చైనా తీసుకుంటోంది. అరుణాచల్ ప్రదేశ్‌కు దగ్గరగా బ్రహ్మపుత్ర నదిపై అతిపెద్ద డ్యామ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్తు డ్యామ్‌గా పేరున్న ఈ డ్యామ్.. త్రీ గోర్జెస్ డ్యామ్ కంటే మూడు రెట్లు పెద్దదిగా నిర్మించనుంది. తాజాగా, ఈ డ్యామ్ నిర్మాణానికి చైనా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. టిబెట్ ప్రాంతంలో భారత సరిహద్దుకు సమీపంలో ఈ డ్యామ్ నిర్మించేందుకు చైనా సిద్ధమవుతోంది.టిబెట్ తూర్పు అంచులో ఉన్న యార్లగు జాంగ్బో నది దిగువ భాగంలో ఈ జలాశయాన్ని నిర్మించనున్నట్లు చైనా మీడియాలో కథనాలు వెలువడ్డాయి. 137 బిలియన్ డాలర్ల వ్యయంతో ప్రపంచంలోనే అతిపెద్దన్రాఖ్హ ప్రాజెక్టుగా ఈ డ్యామ్ నిలుస్తుందని పేర్కొంటున్నారు. ఈ ప్రాజెక్టు విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం 300 బిలియన్ కిలోవాట్ అవర్స్ అని.. 2020లో చైనా పవర్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ అంచనా వేసింది. ప్రస్తుతం చైనాలో ఉన్న అతిపెద్దదైన త్రీ గోర్జెస్ డ్యామ్ సామర్థ్యం 88.2 విలియం కిలోవాట్ అవర్స్. అంటే కొత్త డ్యామ్ సామర్థ్యం దానికి మూడు రెట్లు అధికం. హిమాలయాల్లో పుట్టిన బ్రహ్మపుత్ర నది భారత్‌లోకి ప్రవేశించే ముందు అర్ధచంద్రాకారంలో వంగి ప్రవహిస్తుంది.నది పెద్ద యూటర్న్ తీసుకొని ఆరుణాచల్ ప్రదేశ్, అసోం గుండా బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. యూటర్న్ తీసుకునే ప్రాంతంలో భారీ లోయ దగ్గర ఈ డ్యామ్ నిర్మించాలని చైనా నిర్ణయించింది. 137 బిలియన్ డాలర్ల ఖర్చుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి ఖరీదైన, భారీ ప్రాజెక్టుగా నిలుస్తుంది. అలాగే, బ్రహ్మపుత్ర నది అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రవేశించడానికి ముందు సుమారు 3 వేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. ఇక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే భౌగోళికంగానూ చైనాకు అనుకూలంగా ఉంటుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే వీలుండటం వల్ల ఇక్కడే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని చైనా భావిస్తున్నట్లు తెలుస్తోంది.యార్లాంగ్ జాంబ్బో నదిపై ప్రాజెక్టు నిర్మించాలని అనుకుంటున్న ప్రాంతం ప్రపంచంలోనే అత్యధిక జల విద్యుత్తును ఉత్పత్తి చేయగలిగే అవకాశం ఉన్నవాటిలో ఒకటి అని చైనా పవర్ కన్స్ట్రక్షన్ అంచనా వేసినట్లు తెలుస్తోంది. అయితే, జల విద్యుత్ ఉత్పత్తి కోసం బ్రహ్మపుత్ర నదిలోని సగం నీటిని దారి మళ్లించేందుకు 20 కిలోమీటర్ల పొడవైన సొరంగాలు? నాలుగు నుంచి ఆరు వరకు తవ్వాలని చైనా ప్లాన్ వేస్తోంది. నమ్ చా బార్వా కొండల్లో తవ్వే ఈ సొరంగాలు ద్వారా సెకనుకు 2000 క్యూబిక్ మీటర్ల నీరు ప్రవహిస్తుంది.రక్షణ పరంగానూ భారత్‌కు సమస్యలు పొంచి ఉన్నాయి. ఒకవేళ యుద్ధ పరిస్థితులు తలెత్తితే ప్రాజెక్టులో నిలువ చేసిన నీటిని ఒకేసారి విడుదల చేసి చైనా వాటర్ బాంబుగా ఉపయోగించే ప్రమాదం కూడా ఉందని నిపుణులు అంటున్నారు. అంత ఎత్తు నుంచి నీటిని విడుదల చేస్తే, భారత్‌లో ఈశాన్య ప్రాంతం అల్ల కల్లోలం అవుతుంది. అసోం, అరుణాచల్ వంటి రాష్ట్రాలు పూర్తిగా జల సమాధి అయ్యే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ఆందోళన వ్యక్తం అవుతోంది.ప్రధాన నదుల్లో ఒకటైన బ్రహ్మపుత్ర నదిపై భారీ జల విద్యుత్ డ్యామ్ నిర్మాణంపై జిన్‌పింగ్ చాలా కాలంగా ప్లాన్లు గీస్తున్నారు. భారత్‌కు నష్టమని తెలిసినప్పటికీ సూపర్ డ్యామ్ నిర్మాణానికి తయారయ్యారు. గత కొన్నాళ్లుగా ఈ వ్యవహారంలో స్తబ్దుగాఉన్న చైనా ఇప్పుడు ఆ దిశగా చర్యలు వేగవంతం చేసింది. ఈ మేరకు ఆస్ట్రేలియన్ స్ట్రాటజిక్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ ఓ నివేదికను విడుదల చేసింది. చైనా ఎత్తుగడలకు సంబంధించిన కీలక అంశాలను ఈ నివేదికలో పొందుపరిచింది. ఈ నిర్మాణంలో సవాళ్లను కూడా ఇందులో పేర్కొన్నారు.బ్రహ్మపుత్ర నదిపై ఇలాంటి భారీ డ్యామ్ నిర్మాణం భూకంపాలకు గురయ్యే టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దులో ఉందని తెలుస్తోంది. టిబెటన్ పీఠభూమి టెక్టోనిక్ ప్లేట్‌ల పైన దాని స్థానం కారణంగా తరచుగా భూకంప కార్యకలాపాలకు లోనయ్యే అవకాశం ఉంది. కాబట్టి, ఈ డ్యామ్ నిర్మాణంలో భారీ ఇంజనీరింగ్ ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం కనిపిస్తోంది. ఇక, బ్రహ్మపుత్ర టిబెటన్ పీఠభూమి మీదుగా ప్రవహిస్తుంది. భారతదేశంలోకి ప్రవేశించే ముందు 25 వేల 154 అడుగుల అసాధారణ నిలువుగా ప్రపంచంలోని లోతైన లోయలో ప్రవహిస్తుంది.ఇక, 60 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగే ఈ మెగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే దిగువ ప్రాంతాలకు నీటికి కొరత ఏర్పడుతుందనే ఆందోళనలు ఉన్నాయి. అంతే కాకుండా వరదలు వంటివి సంభవించినప్పుడు గేట్లు ఎత్తేస్తే దిగువ ప్రాంతాలు కొట్టుకొని పోయే ప్రమాదం కూడా ఉంది. ఇంత ప్రమాదకర పరిస్థితుల్లో కూడా? ఈ ప్రాజెక్టు గురించి ఇప్పటివరకు భారత్‌కి చైనా ఎలాంటి సమాచారం అందించలేదు.ఇక, చైనా అభివృద్ధి పేరుతో చేపట్టిన మొత్తం 60 ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనల్లో ఇది కూడా ఒకటి. ఇక, అరుణాచల్ ప్రదేశ్‌లో సియాంగ్ నదిగా పేర్కొనే బ్రహ్మపుత్రా నదిని సజీవంగా ఉంచాలనే డిమాండ్ అరుణాచల్ ప్రభుత్వం ఎప్పటి నుండో చేస్తోంది.చైనా ఈ నది ప్రవాహాన్ని మళ్లిస్తే, సియాంగ్ సైజు తగ్గిపోతుందనీ.. పెద్ద మొత్తంలో విడుదలయ్యే వరద నీటికి సియాంగ్ లోయ తీవ్రంగా ప్రభావితం కానుందనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇక, అస్సాం, బంగ్లాదేశ్ కూడా వరదల్లో చిక్కుకునే ప్రమాదం ఉంద గనుక.. ఈ ప్రాంతాల్లో భారీ వరదలు సంభవిస్తాయి. అందుకే, అధిక నీటి విడుదలను అడ్డుకోడానికి భారత్ పెద్ద పెద్ద నిర్మాణాలు కూడా చేయాల్సిన అవసరం వస్తోంది, అలాగే, ఎగువ ప్రాంతంలో ఉన్న చైనా, డ్యామ్ నిర్మాణంలో ఏకపక్షంగా వ్యవహరిస్తోంది కాబట్టి?. అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా దూకుడు అడ్డుకట్ట వేయడానికి భారత్ కూడా సాంకేతిక, వనరుల విషయంలో తన సామర్థ్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తోంది.ఖ



# స్మోకింగ్ మానేసినా.. గుండె రిపేర్‌కి చాలా టైం పడుతుంది!

స్మోకింగ్ వల్ల కలిగే నష్టాల గురించి సిగరెట్ పెట్టెల మీదే రాసి ఉంటుంది. అది ఎంత హానికరమో తెలిసినా లెక్కచేయకుండా తాగేస్తుంటారు. ఒకవేళ మానేసినా చాలా రోజుల వరకు హెల్త్ మీద దాని ఎఫెక్ట్ ఉంటుంది. అయితే.. అందరూ అది ఊపిరితిత్తుల మీద ఎక్కువ ప్రభావం చూపిస్తుంది అనుకుంటారు. కానీ.. గుండె మీద కూడా ఎఫెక్ట్ ఎక్కువగానే ఉంటుంది. అందుకే గుండె కోలుకోవడానికి ఎంత టైం పడుతుంది? సంవత్సరాల తరబడి స్మోకింగ్ చేసిన డ్యామేజీ నుంచి బయటపడడం సాధ్యమేనా? అని తెలుసుకోవడానికి కార్డియాలజిస్టులు ఈ మధ్యే ఒక రీసెర్చ్ చేశారు.

దక్షిణ కొరియాలో చేసిన ఈ రీసెర్చ్‌లో లైట్ స్మోకర్స్ అంటే తక్కువగా స్మోకింగ్ చేసేవాళ్లు.. మానేస్తే గుండె మళ్లీ మామూలు స్థితికి రావడానికి ఐదు నుంచి పదేండ్లు పడుతుంది అని తేలింది. హెవీ స్మోకర్స్ మానేసిన తర్వాత గుండె పూర్తిగా కోలుకోవడానికి 25 సంవత్సరాల వరకు పడుతుంది. దక్షిణ కొరియాలో 5.8 మిలియన్ల మంది స్మోకర్లను ట్రాక్ చేసి ఈ స్టడీ చేశారు. ఇందులో 8 ప్యాక్ ఇయర్స్ కంటే తక్కువగా పొగ తాగినవాళ్లను లైట్ స్మోకర్లుగా అంతకంటే ఎక్కువ ప్యాక్ ఇయర్స్ తాగిన వాళ్లను హెవీ స్మోకర్స్‌గా వేరు చేశారు. ప్యాక్ ఇయర్ అంటే.. ఒక వ్యక్తి రోజులో తాగే సిగరెట్ల ప్యాక్‌ల సంఖ్యను మొత్తం పొగతాగిన సంవత్సరాలతో గుణించి లెక్క కడతారు.

### గుండెపోటుకు..

ఢిల్లీలోని ఏఐఐఎంఎస్‌లోని కార్డియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ అంబుజ్ రాయ్ ప్రకారం.. "స్మోకింగ్ మానేసిన తర్వాత శరీరంలో దాని ఎఫెక్ట్స్ చాలా కాలం పాటు ఉంటాయి. అవి గుండెపోటుకు దారి తీస్తాయి" కాబట్టి ఎంత తొందరగా మానేస్తే అంత మంచిది. స్మోకింగ్ బాడీ ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీస్తుంది. ఇది ధమనుల్లో ప్లాక్(ఫలకం) ఏర్పడటానికి కారణం అవుతుంది. రక్తనాళాల గోడలు దెబ్బతింటాయి. హార్ట్ బీట్ రేట్, బ్లడ్ ప్రెజర్ పెరుగుతాయి. మంచి కొలెస్ట్రాల్ అని పిలిచే హై డెన్సిటీ లిపోప్రొటీన్ (హెచ్‌డీఎల్) తగ్గుతుంది. చెడు కొలెస్ట్రాల్ అని పిలిచే లో డెన్సిటీ లిపోప్రొటీన్ (ఎల్‌డీఎల్ )తోపాటు ట్రైగ్లిజరైడ్స్ పెరుగుతాయి. ఎక్కువగా పొగ తాగడం వల్ల రక్తం చిక్కగా మారుతుంది. ఇవన్నీ గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయి.

### హీలింగ్‌కు ఎక్కువ టైం?

స్మోకింగ్ మానేసిన తర్వాత ఊపిరితిత్తులతోపాటు డ్యామేజీ అయిన అన్ని అవయవాలు తక్కవ టైంలోనే రిపేర్ అవుతాయి. కానీ.. గుండెకు మాత్రమే ఎక్కువ టైం పడుతుంది. పొగ మానేసిన తర్వాత కొద్దిరోజుల్లోనే రక్తంలో నికోటిన్, కార్బన్ మోనాక్సైడ్ తగ్గిపోతాయి. ఆక్సిజన్ లెవల్స్ పెరుగుతాయి. గుండెకు కూడా ఎక్కువ ఆక్సిజన్ అందుతుంది. కొన్ని నెలల్లోనే ఊపిరితిత్తులు కూడా నయం అవుతాయి. కఫం లాంటివి తగ్గుతాయి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండదు. గురక తగ్గుతుంది. చాలామందికి ఇదంతా సంవత్సరంలోనే జరుగుతుంది. కానీ.. గుండె ఆరోగ్యంగా మారడానికి మాత్రం ఐదేండ్లు పడుతుంది. అందుకే "స్మోకింగ్ మానేసినా హెల్త్‌ని నెగ్లెక్ట్ చేయకూడదు. తప్పనిసరిగా సమతుల్య ఆహారం తీసుకోవాలి. ఊబకాయం లాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలి. బీపీ, బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ చెక్ చేసుకుంటూ కంట్రోల్‌లో ఉండేలా చూసుకోవాలి. ఇలా జాగ్రత్తలు తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధుల రిస్క్ తగ్గుతుంది" అంటున్నారు డాక్టర్ అంబుజ్ రాయ్.

### రెట్టింపు ప్రమాదం

ఈ స్టడీ ముఖ్యంగా 45.8 సంవత్సరాల సగటు వయస్సు ఉన్న మగవాళ్లపై చేశారు. వాళ్లను సగటున 4.2 సంవత్సరాలు ట్రాక్ చేశారు. వాళ్లలో చాలామందికి స్మోకింగ్ మానేసిన తర్వాత కూడా హార్ట్ ఎటాక్స్, స్ట్రోక్స్, హార్ట్ ఫెయిల్యూయర్ లాంటి సమస్యలు వచ్చాయి. గతంలో విపరీతంగా స్మోకింగ్ చేయడమే అందుకు కారణమని డాక్టర్లు తేల్చారు.

అసలు సిగరెట్లు తాగని వాళ్లతో పోలిస్తే.. 30 ప్యాక్ ఇయర్స్ తాగిన వాళ్లకు గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం రెట్టింపు ఉంటుందని తెలిసింది. కాబట్టి స్మోకింగ్ మానేసిన వెంటనే ఆరోగ్యం బాగుపడుతుంది అనుకోవడం ఒక అపోహ మాత్రమే అని ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు. కొందరికి పూర్తిగా కోలుకోవడానికి కొన్ని దశాబ్దాలు కూడా పట్టొచ్చు.

### మానేయడం కాస్త కష్టమే కానీ..

సిగరెట్ అలవాటును మానుకోవడం అంత ఈజీ కాదు. కానీ.. కుదరని పని కూడా కాదు. సిగరెట్‌లోని నికోటిన్ మెదడులోని ప్లెజర్ సెంటర్స్ మీద పనిచేస్తుంది. కాబట్టి.. సిగరెట్ తాగితే రిలాక్స్‌డ్‌గా అనిపిస్తుంది. అందుకే మానేసిన కొత్తలో చాలామందికి చిరాకు, ఆత్రుత, నిరాశ లాంటివి వస్తుంటాయి. ముఖ్యంగా మొదటి వారంలోనే ఈ లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయి. కొన్నాళ్లకు క్రమంగా తగ్గుతాయి. సిగరెట్ తాగాలనే కోరికను అదుపులో పెట్టుకోవడానికి ప్యాచెస్, గమ్స్ లాంటి నికోటిన్ రీప్లేస్‌మెంట్లను తీసుకోవాలి. ఇవి క్రేవింగ్స్‌ని తగ్గించడంలో సాయం చేస్తాయి. బాగా నీళ్లు తాగాలి. ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండాలి. బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు చేయాలి.

### సైకలాజికల్ ట్రిగ్గర్స్

స్మోకింగ్ చేసేవాళ్లలో చాలామంది సిగరెట్‌ని వాళ్ల డైలీ రొటీన్ లో భాగం చేసుకుంటారు. అంటే.. కాఫీతోపాటు లేదంటే లంచ్ చేసిన వెంటనే సిగరెట్ తాగుతారు. అలాంటివాళ్లు సిగరెట్ తాగకపోతే రోజంతా ఏదో వెలితిగా ఫీల్ అవుతుంటారు. ఇలాంటి సైకలాజికల్ ట్రిగ్గర్లు ఉన్నవాళ్లకు సిగరెట్ మానేయడం కాస్త కష్టమవుతుంది.

వాళ్లు తమ అలవాట్లను మార్చుకోవాలి. కాఫీతో పాటు సిగరెట్ తాగే అలవాటు ఉంటే కాఫీ మానేసి టీ తాగడం అలవాటు చేసుకోవాలి. లంచ్ తర్వాత అలవాటు ఉన్నవాళ్లు లంచ్ చేసిన వెంటనే ఏదో ఒకటి నమలాలి. లేదంటే వాకింగ్ చేయాలి. సిగరెట్ తాగడం మానేసినవాళ్లు.. ఆ అలవాటు ఉన్నవాళ్లకు కొన్నాళ్లపాటు కాస్త దూరంగా ఉండాలి. దానివల్ల టెంప్టేషన్ తగ్గుతుంది.

### ఒత్తిడిని ఎదుర్కోవటానికి..

సాధారణంగా చాలామంది 'స్ట్రెస్ నుంచి బయటపడేందుకే సిగరెట్ తాగుతున్నా'మని చెప్తుంటారు. కొంతవరకు అది కూడా వాస్తవమే. నికోటిన్ వల్ల కాసేపు సంతోషంగా ఉంటా రు. కానీ.. స్ట్రెస్ నుంచి బయటపడేందుకు సిగరెట్‌కంటే బెస్ట్ ప్రత్యామ్నాయాలు చాలా ఉన్నాయి. క్రియేటివ్ హాబీస్, ఎక్సర్ సైజ్, మెడిటేషన్ లాంటివి కూడా స్ట్రెస్‌ని దూరం చేస్తాయి. ఫిజికల్ యాక్టివిటీ వల్ల ఎండార్ఫిన్లు విడుదల అవుతాయి. దానివల్ల మూడ్ బూస్ట్ అవుతుంది. ఒత్తిడి తగ్గుతుంది.

### ధూమపానం ఆరోగ్యానికి హానికరం..

అని అందరికీ తెలుసు. అయినా.. ఎంతోమంది సిగరెట్లు తాగుతూనే ఉన్నారు. వాళ్లలో 'ఏదైనా సమస్య వచ్చినప్పుడు మానేద్దాం లే' అనుకునేవాళ్లు కొందరైతే.. 'ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఎంజాయ్ చేస్తాం. వయసు మీద పడిన తర్వాత మానేద్దాం లే' అనుకునేవాళ్లు ఇంకొందరు. వాస్తవానికి ఇలాంటివాళ్లకు తెలియని విషయం ఏంటంటే.. సిగరెట్ మానేసిన వెంటనే పరిపూర్ణ ఆరోగ్యవంతులైపోరు. ముఖ్యంగా అది గుండెకు చేసిన డ్యామేజీ నుంచి కోలుకోవడానికి చాలా టైం పడుతుంది.

### ఊపిరితిత్తుల మీద..

నికోటిన్ శ్వాసనాళాల(బ్రోనికల్ ట్యూబ్స్)ని విస్తరించే ఒక రిలాక్సెంట్‌గా పనిచేస్తుంది. కాబట్టి.. సిగరెట్ మానేసినప్పుడు ఊపిరితిత్తులు కుంచించుకుపోయినట్లు అనిపిస్తుంటుంది. దానివల్ల ఊపిరి తీసుకోవడంలో కొన్ని సమస్యలు ఎదురవుతాయి. అది హైపర్‌వెంటిలేషన్‌కు దారితీస్తుంది. కానీ.. వాటన్నింటినీ తట్టుకుంటే.. ఊపిరితిత్తులు హీల్ అవుతాయి. వాటికవే రిపేర్ చేసుకుంటాయి. కొన్నేండ్ల నుంచి సిగరెట్ అలవాటు ఉన్నవాళ్లు తరచుగా కఫంతో దగ్గుతుంటారు. కఫం ఎక్కువై కొన్నిసార్లు శ్వాసనాళాల్లో అడ్డుపడుతుంటుంది. అలాంటప్పుడు ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బంది పడాల్సి వస్తుంది. కానీ.. సిగరెట్ మానేస్తే.. ఈ సమస్య నుంచి కూడా తక్కువ టైంలోనే బయటపడతారు. యాక్టర్ షారుఖ్ ఖాన్ ఒకప్పుడు రోజుకు 100 సిగరెట్లు తాగేవాడు. తప్పని తెలిసినా ఆ అలవాటును మానుకోలేకపోయాడు. కానీ.. తన 59వ పుట్టినరోజును అభిమానులతో కలిసి జరుపుకున్నప్పుడు "నేను ఇకపై స్మోకింగ్ చేయను" అని ప్రకటించాడు. అప్పటినుంచి సిగరెట్ ముట్టుకోవడం లేదు. అంటే.. కాస్త కష్టపడితే ఎవరైనా సిగరెట్ మానేయొచ్చు.

# ఇన్‌స్పైర్ చేస్తున్న అనూకి

ఈ మధ్యకాలంలో నేచర్‌తో కాస్త సమయం గడిపేవాళ్లు తక్కువ ఉండొచ్చు. కానీ, నేచర్ అంటే ఇష్టం ఉండని వాళ్లు మాత్రం ఉండరు. అందుకే ప్రకృతి ప్రేమికులే కాదు.. ప్రతి ఒక్కరూ నేచర్‌ని కాపాడాలి. "పర్యావరణంలో జరిగే మార్పులు నాశనానికి దారితీయకుండా అడ్డుకోవాలి. ఇది మన అందరి బాధ్యత. అయినా కొంతమందే దీన్ని ఆచరిస్తుంటారు. కానీ, పర్యావరణ పరిరక్షణను ఆదమరిస్తే భవిష్యత్తులో ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎంతో నష్టపోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఇప్పటికైనా మేలుకోండి... పర్యావరణాన్ని రక్షించండి" అని స్వీట్, క్యూట్ వార్నింగ్ ఇస్తున్నాయి అనూకి క్యారెక్టర్స్. అనూకి.. అంటే ఒకటి కాదు రెండు పాత్రలు. అందులో ఒకటి అమ్మాయి, మరొకటి అబ్బాయి. గ్రీన్‌ల్యాండ్, కెనడా, అమెరికాల్లోని ఆర్కిటిక్ ప్రాంతాల్లో నివసించే స్వదేశీ ప్రజల సమూహం (ఇన్యూట్స్) నుంచి ఇన్‌స్పైర్ అయిన క్యారెక్టర్స్ ఇవి. పర్యావరణంలో జరిగే మార్పులు, వాటి వల్ల వచ్చే సమస్యలని తెలియజెప్పడానికే ఈ పాత్రలు క్రియేట్ చేశారు. పర్యావరణ మార్పుల కారణంగా మంచు కరిగిపోతుండడంతో భూమిని జాగ్రత్తగా చూసుకోవాలనే సంకల్పంతో వరల్డ్ మొత్తం ట్రావెల్ చేస్తూ ఇన్‌స్పైర్ చేస్తుంటాయి.గ్లోబల్ వార్మింగ్, క్లైమేట్ ఛేంజ్ వల్ల మొదట ఇబ్బందులు పడేది అక్కడి ప్రజలే. కాబట్టి ఆ విషయాన్ని



ప్రపంచానికి చెప్పడానికి ఈ క్యారెక్టర్స్ ఎంటర్‌టైన్ చేస్తూ చెప్తాయి. ఎలాగంటే.. తెల్లని మంచుగడ్డను పోలినట్టు ఉండే రెండు క్యారెక్టర్స్ పాటలు పాడుతూ, డాన్స్ చేస్తూ మెసేజ్ ఇస్తాయి. అలాగే ఫ్రెండ్‌షిప్ గురించి స్టోరీలు కూడా చెప్తాయి.

తద్వారా ఎన్విరాన్‌మెంట్ సమస్యలపై ప్రజలకు అవేర్‌నెస్ కల్పించడానికి ప్రయత్నిస్తాయి.

అనూకి.. డిఫరెంట్ వెర్షన్‌లలో వస్తుంది. వాటి లోపల అమర్చిన లైటింగ్ వల్ల రాత్రిపూట మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాయి.

ఇంతకీ వీటిని క్రియేట్ చేసిన ఆర్టిస్ట్‌లు ఎవరంటే.. మొయెట్ బేటిల్, డేవిడ్ పాసెగాండ్ అనే ఫ్రెంచ్ డిజైనర్లు. వీళ్లిద్దరూ 2000లో ఇంటరాక్టివ్ డిజైన్ కంపెనీ 'అనూకి'ని స్థాపించారు. మొయెట్, గ్రాఫిక్ డిజైనర్, డేవిడ్ యానిమేటర్ స్కిల్ ఉన్న డిజిటల్ హ్యాండీమాన్. వీళ్లు ఎకోల్ సుపీరియర్ డి డిజైన్ ఇండస్ట్రీ నుంచి డిగ్రీ పొందారు.

# బాలయ్య హీరోయిన్ సొగసైన ప్రదర్శన



# కొత్త కోడళ్లు పాత న్యూస్ చెప్పేదెప్పుడు?



లావణ్య త్రిపాఠి పెళ్లి చేసుకోనంత కాలం సినిమాలు..వెబ్ సిరీస్ లతో బిజీగానే గడిపారు. పెళ్లి కుదుర్చుకున్న తర్వాత కమిట్ అయిన ప్రాజెక్ట్ లు పూర్తి చేసారు. కానీ పెళ్లి తర్వాత మాత్రం లావణ్య పూర్తిగా ఇంటికే పరిమి తమైంది. వరుణ్ తేజ్ ని వివాహం చేసుకుని కొన్ని నెలలు గడుస్తున్నా? ఇంతవరకూ కొత్త సినిమా విశేషాలేవి లావణ్య రివీల్ చేయలేదు. అప్పటి నుంచి మీడియాలో కూడా పెద్దగా కనిపించడం లేదు. దీంతో ఆమె సినిమాలు చేస్తున్నారా? రిటైర్మెంట్ ఇచ్చేసారా? అన్న సందేహం సైతం వ్యక్తమవుతోంది.అయితే అత్తింటి కుటుంబం నుంచి మాత్రం సినిమాలు చేసుకునే స్వేచ్ఛ ఉందని లావణ్య పెళ్లైన కొత్తలోనే చెప్పారు. అలాగే ఇటీవలే శోభిత ధూళిపాళ- నాగచైతన్యను ప్రేమించి వివాహం చేసుకున్నారు. శోభిత బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కి వచ్చిన నటి. తెలుగు అమ్మాయే అయినా? హిందీ సినిమాలు చేసి తెలుగు కు ప్రమోట్ అయ్యారు. అయితే శోభిత- చైతన్యను పెళ్లిచేసుకుంటుందనే ప్రచారం నాటి నుంచే ఆమె నుంచి కొత్త సినిమా కమిట్ మెంట్లు ఏవీ బయటకు రాలేదు.

ప్రస్తుతానికి ఆమె లైనప్ అంతా ఖాళీగానే ఉంది. అలాగని పెళ్లి తర్వాత సినిమాలకు దూరం అవుతానని చెప్పింది లేదు. వృత్తి గత జీవితంలోనే యధావధిగా కొనసాగే స్వేచ్ఛ ఉంది. కానీ కొత్త ప్రాజెక్ట్ ల వివరాలు మాత్రం ఇంతవరకూ ప్రకటించలేదు. మరి 2025 లోనైనా మెగాకోడలు..అక్కినేని కోడలు తమ సినిమా అప్ డేట్స్ ఏవైనా ఇస్తారేమో చూడాలి.ఇక లావణ్య భర్త వరుణ్ తేజ్ మాత్రం ఫుల్ బిజీగా ఉంటున్నాడు. ఈ మధ్య సక్సెస్ జోరు తగ్గినా కొత్త సినిమా కమిట్ మెంట్లు మాత్రం తగ్గలేదు. ఇప్పటికే వరుణ్ పాన్ ఇండియా అటెంప్ట్ లు కూడా చేసాడు. కానీ ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఇక నాగచైతన్య 'తండేల్' తో తొలి పాన్ ఇండియా సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## సోనాల్ తన దీపావళి గ్లోను చూపిస్తుంది



# పూజ బేబీ మాస్టర్ ప్లాన్ అదేనా..!



అదేంటో చిత్రంగా బుట్ట బొమ్మ పూజా హెగ్డేకి చేతిలో సినిమాలు పెద్దగా లేకపోయినా సరే టీవీ ఆన్ చేస్తే చాలు అమ్మడు దర్శనమిస్తుంది. అదెలా సాధ్యం అనుకుంటున్నారా.. సినిమాల కన్నా అమ్మడు ఈమధ్య ఎక్కువగా వాణిజ్య ప్రకటనలల్లో కనిపిస్తుంది. పూజా హెగ్దే యాడ్స్ బాగా ట్రెండింగ్ లో ఉంటున్నాయి. ప్రస్తుతం అమ్మడు మజా, గార్నియర్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ యాడ్స్ చేస్తుంది. ఈ యాడ్స్ ద్వారా తన ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ ని అలరిస్తుంది పూజా హెగ్దే.తెలుగులో రాధే శ్యాం తర్వాత ఒక్కటంటే ఒక్క ఛాన్స్ కూడా అందుకోలేదు. గుంటూరు కారం నుంచి ఆమె ఎగ్జిట్ అవ్వడమే ఆమెకు శాపంగా మారింది. అదేంటో మొన్నటిదాకా తెలుగులో ప్రతి స్టార్ సినిమాలో పూజానే హీరోయిన్ అన్న రేంజ్ నుంచి అమ్మడికి ఒక్క సినిమా ఛాన్స్ కూడా ఇవ్వలేనంత విధంగా గ్రాఫ్ పడిపోయింది. ఐతే కెరీర్ పరంగా డీలా పడాల్సిన అవసరం లేదని భావిస్తున్న పూజా హెగ్దే వాణిజ్య ప్రకటనల ద్వారా ప్రేక్షకులను అలరిస్తుంది.సౌత్ లో టాప్ ప్లేస్ దాకా వెళ్లిన పూజా హెగ్దే బాలీవుడ్ లో కూడా లక్ కలిసి రాక ఇబ్బంది పడుతుంది. ప్రస్తుతం దేవ అనే సినిమా చేస్తున్న పూజా బేబ్ నెక్స్ట్ సినిమా ఛాన్స్ ల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుంది. పూజా హెగ్దే గ్లామర్ ట్రీట్ ని మిస్ అవుతున్న ఆడియన్స్ ఆమెను త్వరగా వెండితెర మీద చూడాలని ఆశిస్తున్నారు. పూజా ఫ్యాన్స్ మాత్రం ఆఫర్లు లేట్ గా వచ్చినా అమ్మడు మళ్లీ తిరిగి కంబ్యాక్ అందుకుంటుందని ఆశిస్తున్నారు.ప్రస్తుతం కోలీవుడ్ లో సూర్య సరసన ఒక సినిమా చేస్తున్న పూజా హెగ్దే ఆ సినిమాతో అక్కడ క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తుంది. సూర్య 44 మాత్రమే కాదు దళపతి విజయ్ నెక్స్ట్ సినిమాలో కూడా అమ్మడు లక్కీ ఛాన్స్ పట్టేసింది. మొత్తానికి తెలుగు పరిశ్రమ దూరం పెట్టినా సరే కోలీవుడ్ నుంచి పూజాకి వరుస అవకాశాలు వస్తున్నాయి.విజయ్ తో బీస్ట్ తర్వాత మళ్లీ జత కడుతున్న పూజా హెగ్దే సూర్య, విజయ్ సినిమాల మీద చాలా హెూప్స్ పెట్టుకుంది. మొన్నటిదాకా టాలీవుడ్ లో టాప్ లేపిన అమ్మడు కోలీవుడ్ లో కూడా తన మేనియా కొనసాగిస్తుందేమో చూడాలి. ఐతే చేస్తున్న సినిమాల ఫలితాల మీదే ఆమె నెక్స్ట్ ఆఫర్లు డిపెండ్ అయ్యి ఉంటాయని చెప్పొచ్చు.